ANDHRA JYOTI VIJAYAWADA. Regd. No. H 543

ఉదయం ★★★ Telephone 4343

ఆంధ్రజ్యోతి

ఎడిటర్: నార్ల వెంకటేశ్వరరావు 121734

చందా రేట్లు

	ఏజెంట్ ద్వారా రూ.పై.	పోస్టుద్వారా రూ.
ఒక మాసానికి	4-62	5-34
మూడు మాసాలకు	13-86	16-02
ఆరు మాసాలకు	27-72	32-04
సంవత్సరానికి	55-44	64-08

వర్తమానాలేవనీ మేనేజర్.

ఆంధ్రజ్యోతి, పో. బా. నెం. 334, విజయవాడ-2

సంపుటి 11 :: సంచిక 342 | విజయవాడ, జూన్ 15, 1971 మంగళవారం | 6 పేజీలు :: 15 పైసలు

విద్య! వినయం!! విజ్ఞానం!!!
పూర్ణా ట్యుటోరియల్ కాలేజీ
లక్ష్మీపురం : గుంటూరు-2
I.A. తరగతి నుండి, మెట్రిక్ వరకు శిక్షణ. హాస్టలు, ఆటస్థలములు కలవు! X క్లాసు ప్రత్యేక శిక్షణ
జూన్ 3 నుండి ప్రారంభము. జూన్ 24 నుండి క్లాసులు
ప్రిన్సిపాల్:- బి. పూర్ణచంద్రరావు M.A., L.L.B., B.Ed.

ఎన్.జి.ఓ.ల అలవెన్సుల క్రింద 5 కోట్ల 50 లక్షల మంజూరు

సమ్మె విరమణ సందర్భంలో జరిగిన ఒప్పందం మేరకు రాష్ట్ర మంత్రివర్గ నిర్ణయం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, జూన్ 14—

రాష్ట్ర ప్రభుత్వ నాన్-గెజిటెడ్ ఉద్యోగులకు ఏ మేరకు ఆర్థిక సహాయం చేయాలన్న సమస్యపై మంత్రివర్గం నేడిక్కడ సమావేశమై చర్చలు జరిపింది. ఇంటి అద్దె, సిటీ కాంపెన్సేటరీ అలవెన్స్, తదితర ఆర్థిక సహాయాలకు అయిదువేల 50 లక్షల రూపాయలు ఇవ్వాలని స్థూలంగా నిర్ణయించినట్టు తెలుస్తున్నది.

56 రోజులపాటు సమ్మె జరిపి, ఉద్యోగులకు గవర్నరు అర్థిక ప్రయోజనాల విషయంలో సర్దుబాటు ధోరణిని ముఖ్యమంత్రి నాయకులు ఎదిలివేస్తూ ఈ నెల అరవ తేదీ రాత్రి సమ్మెను విరమించారు.

మంత్రివర్గ సమావేశం అనంతరం ఉద్యోగుల నాయకులతో చర్చలు జరిపి ఎంతెంత సహాయం చేయాలో వివరాలను పూర్తి చేయవలసిందిగా ఆర్థిక మంత్రి శ్రీ విజయ భాస్కరరెడ్డిని ఆదేశించారు.

తరువాత ముఖ్యమంత్రి ఆర్థిక సహాయ వివరాలను ప్రకటిస్తారని తెలుస్తున్నది.

జూలై కన్న ముందుగా కాకపోతే, కనీసం జూలై నుంచి అయినా ఉద్యోగులు హెచ్చు జీతాలు తీసుకొనగలరని స్పష్టమవుతున్నది.

మంత్రివర్గ సమావేశం ఉదయం రెండు గంటలకు ప్రారంభమై మధ్యాహ్నం 1 కి ముగిసింది.

ఉద్యోగుల కోర్కెలను సానుభూతితో పరిశీలించారట.

మిగతా సగం ఉద్యోగులను జూన్ నెల జీతం నుంచి వసూలు చేయడానికికూడా ప్రభుత్వం అంగీకరించింది.

ఉద్యోగుల ప్రతినిధులు చేసిన విజ్ఞప్తిని పురస్కరించుకొని ఇతర మినహాయింపులను వాయిదా వేయడానికి అంగీకరించింది

బర్తరఫ్ చేసిన స్థానిక సంస్థల ఉద్యోగులను తిరిగి చేర్చుకొనే విషయంలో ప్రభుత్వోద్యోగులపట్ల అనుసరించిన పద్ధతినే అనుసరించాలని కూడా మంత్రివర్గం నిర్ణయించింది.

అంచే స్థానిక సంస్థలలో పనిచేస్తూ బర్తరఫ్ అయిన ఉద్యోగులు, టీచర్లకు ఈ నిర్ణయం వర్తిస్తుంది.

అడ్వాన్సుకాక, ఇతర మినహాయింపులు వాయిదా వేయడానికి అంగీకారం

భారత గస్తీ కేంద్రంపై కాల్పులు

పాక్ సైనికులచే

దాన్‌గాన్, జూన్ 14— పశ్చిమ పాకిస్థాన్ సైన్యం పెట్రోలింగ్ వద్ద నేటి ఉదయం భారత సరిహద్దు భద్రతాదళం గస్తీ కేంద్రంపై ఎట్టి కవ్వింపు లేకుండా కాల్పులు జరిపినవి.

సరిహద్దు భద్రతా దళాలు ఎదురు కాల్పులు జరిపినవని ఇక్కడికు అందిన వార్తలవల్ల తెలుస్తున్నది. ఈ కాల్పులు అరగంటసేపు జరిగినవి.

భారతీయులలో ఎవరికీ గాయాలు తగలలేదు.

తూర్పురంగంలో చైనా సేనల కేంద్రీకరణ

పరిస్థితులను ఎదుర్కొనడానికిసిద్ధంగావున్నట్టు లోకసభలో మంత్రి సురేంద్రపాల్‌సింగ్ ప్రకటన

న్యూఢిల్లీ, జూన్ 14—

చైనా ఇండియాపట్ల ఇంకా శత్రు వైఖరినే కొనసాగిస్తున్నదని విదేశ వ్యవహారాల ఉపమంత్రి శ్రీ సురేంద్రపాల్ సింగ్ నేడు రాజ్యసభలో ప్రకటించారు.

తూర్పు రంగంలో చైనా సేనలను కేంద్రీకృతం చేస్తున్న సంగతి ఇండియా గమనించినదని ఆయన చెప్పారు.

"మన రక్షణ శాఖ ఈ పరిస్థితిని అర్థం చేసుకొన్నది. ఎటువంటి పరిణామాలనైన ఎదుర్కొనడానికి సిద్ధంగా వున్నది" అని మంత్రి శ్రీ సింగ్ పేర్కొన్నారు.

శ్రీ బాజ్‌పాయ్, శ్రీ ఎస్. ఎమ్. బెనర్జీల ప్రశ్నలకు ఆయన ఆలా బదులు చెప్పారు.

ఇండియా ఎట్ల చైనా వైఖరిలో మార్పు వచ్చినదంటూ వస్తున్న వార్తలలో నిజం వున్నదా అని శ్రీ బాజ్‌పాయ్ అడిగారు.

బంగ్లాదేశ్‌లో స్వాతంత్ర్యయోధులకు సహాయంచేయడానికి బదులుగాను, కాందిశీకుల సమస్యను పరిష్కరించడంలో ఇండియాను తొట్రుపడడానికి బదులుగా చైనా అత్యాధునికమైన ఆయుధాలను పాకిస్తానుకు సమకూర్చి పెట్టినదని, ఇండియా తూర్పు సరిహద్దులలో తన సైన్యాన్ని కేంద్రీకృతం చేస్తున్నదని, ఈ పరిస్థితులలో సమాధానపడి ఎదుర్కొనగలిగే స్థితిలో ఇండియా కలదా అని శ్రీ ఎస్.ఎమ్. బెనర్జీ అడిగారు.

తూర్పు బెంగాల్‌లో పశ్చిమ పాకిస్తాన్ పాశవిక దాడులు జరిపిన సందర్భంలో ఇండియా పట్ల చైనా చూపించిన శత్రు వైఖరికి కారణ మేమి తెలియజేయలేదని కూడా శ్రీ సురేంద్రపాల్‌సింగ్ చెప్పారు.

"ఇటువంటి విషయాలలో చైనాకు నిరసనలు తెలియజేయడంలో అర్థంలేదు. నిరసన పొందిన దేశంపై ఏమైనా ప్రభావం తెస్తే నిరసన అన్న మాటకు అర్థం వుంది.

"మేము ఏమైనా తూర్పు బెంగాల్ విషయంలో మన అభిప్రాయాలను ఢిల్లీలోని చైనా రాయబారికి తెలియజేశాం" అని కూడా విదేశ వ్యవహారాల ఉపమంత్రి ప్రకటించారు.

బంగ్లాదేశ్‌లోని పరిస్థితిని వివరిస్తూ ప్రపంచంలోని వివిధ దేశాల అధినేతలకు ప్రధాని ఇందిర లేఖలువ్రాసినట్టు చైనాకు కూడా వ్రాశారా అని శ్రీ బెనర్జీ అడిగారు.

తనకు తెలిసినంత వరకు చైనాకు అటువంటి లేఖ వ్రాయలేదని అన్నారు.

రీస్తా నదికి వరద

డార్జిలింగ్, జూన్ 14— వరదలతో ఉప్పొంగుతున్న రీస్తా నది దహెజారీ వద్ద కన్నుమూసి ప్రవాహం ఉధృతి దాటింది.

పట్టణంలో ప్రవహించే కాల్లా నది గట్టు పట్టణ ప్రాంతాలను ముంచెత్తింది.

"గవర్నర్ పదవిని బర్తరఫ్ చేయాలి"

పంజాబ్ పరిణామాల సందర్భంగా రాజ్యసభలో కొందరు సభ్యుల విజ్ఞప్తి

న్యూఢిల్లీ, జూన్ 14—

పదవికి రాజీనామా ఇచ్చి వెడుతున్న ముఖ్యమంత్రి సలహాను ఆమోదించి, పంజాబ్ రాష్ట్ర శాసనసభను రద్దుచేసినందుకు రాష్ట్ర గవర్నర్ శ్రీ పదాటేను బర్తరఫ్ చేయాలని నేడు రాజ్యసభలో కొందరు కొత్త కాంగ్రెస్ సభ్యులు కోరారు. గవర్నర్ చర్య "రాజ్యాంగ విరుద్ధ," "ప్రజాస్వామిక విరుద్ధ చర్య" అని వారు వర్ణించారు.

పంజాబ్ గవర్నర్ చర్యను శ్రీయుతులు నంబియార్, చంద్రశేఖర్ భూపేందర్ సింగ్, గురుముఖ్‌సింగ్ ముసాఫిర్ విమర్శించారు.

వీరిని బలపరుస్తూ పి. ఎస్. పి. నాయకుడు శ్రీ ఎస్. జి. గోరే మాట్లాడారు. రాష్ట్రంలో ప్రత్యామ్నాయ ప్రభుత్వం ఏర్పాటుకు ఇతరులకు ఎవరికీ అవకాశం యివ్వకుండా గవర్నర్ అంత హడావుడిగా శాసనసభను ఎందుకు రద్దు చేయవలసివచ్చిందో? అని శ్రీ గోరే ప్రశ్నించారు.

పంజాబ్‌లో పార్టీ విభాయింపులను కాంగ్రెస్ ప్రోత్సహిస్తున్నదన్న శ్రీ యాదవ్ ఆరోపణను కొత్త కాంగ్రెస్ సభ్యుడు శ్రీ గురుముఖ్‌సింగ్ ముసాఫిర్ ఖండించారు.

ముఖ్యమంత్రి సలహాను పాటించడంలో గవర్నర్ చర్య సమర్థనీయంగా లేదని అన్నారు.

పి. ఎస్. పి. సభ్యుడు శ్రీ చంద్రశేఖరన్ మాట్లాడుతూ, రాజ్యాంగంలోని 174 వ అర్టికల్ ప్రకారం రాష్ట్ర శాసనసభను రద్దుచేసే హక్కు గవర్నర్‌కు వున్నదని అన్నారు.

రాజ్యాంగం క్రింద గవర్నర్‌కు విశేషాధికారాలను లోగడ సమర్థిస్తూ హోం శాఖ మంత్రిగా వున్నప్పుడు శ్రీ చవాన్ చేసిన ప్రకటనను శ్రీ చంద్రశేఖరన్ సభవారికి చదివి వినిపించారు.

పి.ఎస్.పి. నాయకుడు శ్రీ గోరే మాట్లాడుతూ, ఇప్పుడు పంజాబ్‌లో కొత్త అసెంబ్లీని ఎన్నుకోవడమంటే చాలా ఖర్చు తో కూడిన వ్యవహారమని, గవర్నర్లకు ప్రవర్తనా నిబంధనావళిని తయారుచేయడం అవసరమని కేంద్రానికి సూచించారు.

శ్రీ అబ్దుల్ అజీజ్ (కొత్త కాంగ్రెస్) మాట్లాడుతూ, గవర్నర్లు తమ అధికారాలను "సక్రమంగా" వినియోగించాలని కోరారు.

శ్రీ చంద్రశేఖర్ (కొత్త కాంగ్రెస్) మాట్లాడుతూ, శాసనసభను రద్దుచేసే అధికారం గవర్నర్‌కు వుంటే వుండవచ్చునని, "కేంద్రం పరిస్థితిని పరిశీలించి, గవర్నర్‌ను కొలగించాలి"ని విజ్ఞప్తి చేశారు.

రాష్ట్ర గవర్నర్ నివేదికను ప్రభుత్వం పరిశీలిస్తున్నదని మంత్రి శ్రీ కె. సి. పంత్ చెప్పారు.

తాము ప్రస్తావించిన కొన్ని అంశాలకు మంత్రి సమాధానం యివ్వాలని సభ్యులు కొందరు కోరారు.

దానిపై సభ ఉపాధ్యక్షుడు శ్రీ భోజగౌడ మాట్లాడుతూ శాసనసభను రద్దుచేయగల అధికారం గవర్నర్‌కు వున్నదని, అయితే చర్చకు ఇది సమయం కాదని అన్నారు. ప్రభుత్వం గవర్నర్ నివేదికను సభవారి ముందు వుంచి, ఆ నిమ్మట చర్చను అనుమతిస్తే అనుమతించవచ్చునని శ్రీ భోజగౌడ చెప్పారు.

పంజాబ్ స్పీకర్ నిరసన

చండీగఢ్, జూన్ 14— రాష్ట్ర శాసనసభను ఇప్పుడు రద్దు చేసినందుకు నిరసన తెలుపుతూ రద్దు అయిన పంజాబ్ శాసనసభ స్పీకర్ శ్రీ దర్బారాసింగ్ నేడు గవర్నర్ శ్రీ పదాటేకు లేఖ వ్రాశారు.

శాసనసభను రద్దుచేయడం ఏ విధంగానూ పార్లమెంటరీ సంస్థల ప్రయోజనానికి దోహదపడదని ఆ లేఖలో శ్రీ దర్బారాసింగ్ విమర్శించారు.

అసెంబ్లీని రద్దు చేయడం "రాజ్యాంగ విరుద్ధమైన" చర్య అని ఆయన అన్నారు.

సమ్మెకు పిలుపు

న్యూఢిల్లీ, జూన్ 14— రాష్ట్రపతి పాలనను నిరసిస్తూ పంజాబ్ బంద్‌కు పిలుపు నివ్వడమైనది.

"ప్రజాస్వామ్య, సోషలిస్టు శక్తుల సమీకరణ"

ఇదే శ్రీ సంజీవరెడ్డి ఆశయమని పాత కాంగ్రెస్ కార్యదర్శి శ్రీ కొండయ్య వివరణ

విజయవాడ, జూన్ 14—

అతివాదులతోగాని, మితవాదులతోగాని సంబంధంలేని ప్రజాస్వామ్య సోషలిస్టుశక్తుల సమీకరణ జరగాలని, ప్రభుత్వ పార్టీకి ప్రత్యామ్నాయ సంస్థగా మూడవ వర్గంగా ఇది పరిణామం చెందాలని శ్రీ సంజీవరెడ్డి ఆశయమని ఆంధ్ర పాత కాంగ్రెసు కమిటీ కార్యదర్శి శ్రీ జి. సి కొండయ్య వివరించారు

దేశంలో ప్రజాస్వామ్యం వర్ధిల్లకపోతే సోషలిజం, శాంతి నాశనం కృషిలో ఇవి అవసరమని శ్రీ రెడ్డి భావిస్తున్నారని ఆయన నేడొక ప్రకటనలో వివరించారు.

ప్రస్తుత దేశ రాజకీయ పరిస్థితులపై, ముఖ్యంగా పాత కాంగ్రెస్ వ్యవహారాలపై శ్రీ సంజీవ రెడ్డి చేసిన ప్రకటన గురించి వివిధ వర్గాల వారు విభిన్న రీతులలో వ్యాఖ్యానిస్తున్నారు. కొన్ని స్థానిక పరిస్థితి కలు ఆయన అభిప్రాయాలను అపోహలు కలిగే ధోరణిలో చిత్రించారు. కొందరు స్వార్థపరులు కల్పించిన సందేహాలను తొలగించవలసి వున్నది" అని ఆయన అన్నారు.

శ్రీ సంజీవరెడ్డికి నేటి దేశ రాజకీయ పరిస్థితుల గురించి విడ్డుపైన అభిప్రాయాలు వున్నాయి. నిన్నటివరకు ఎవరికీకొరకు వచ్చిన శ్రీమతి గాంధి వర్గం ఒక దృఢస్థితిని కల్పించి ప్రజల నైతిక ప్రమాణాలను తగ్గించడానికి ప్రయత్నిస్తున్నది. "సోదరీజనం లక్ష్యసాధనలో ప్రజాస్వామ్య భద్రతకోసం ఈ పరిస్థితిని భర్తీ చేసే ప్రజాస్వామ్య పార్టీ లేనట్లే జనసంఘ్ వంటి పక్షపాత వాదాలు వాటిగాని, మార్క్సిస్టుపార్టీ వంటి అయిదారు పార్టీలుగాని ఆ అవకాశాన్ని పనిచేయించగలవని ప్రమాదంపుంటుందని శ్రీ సంజీవ రెడ్డి గుర్తించారు. ఆ విధంగా ఆ పార్టీలు దేశంలో అంతర్యుద్ధం వాతావరణం కల్పించే ప్రమాదాన్ని అవన ఎరిగినారు. అందువల్లనే ఈ రెండు వర్గాలను ఛిన్నమైన ప్రజాస్వామ్య శోషలిస్టుల సమీకరణ జరగాలని అయన కోరుకుంటున్నారు. అని శ్రీ కొండయ్య వివరించారు.

ఈ దృష్టితోనే ఆయన పార్టీ లేదు (మిగతా రెండవ పేజీలో)

అధ్యక్షుడు పదవి

న్యూఢిల్లీ, జూన్ 14— ఎన్. ఎస్. పి., పి. ఎస్. పి. ల విలీనీకరణ ఒప్పందాన్ని ప్రజా సోషలిస్టు పార్టీ జాతీయ కార్యవర్గం ఆమోదిస్తూ నిర్ణయించినందుకు ఇండియా సోషలిస్టు పార్టీ హర్షం ప్రకటించింది.

పార్టీ అధ్యక్షుడు శ్రీ చంద్రశేఖరన్ నేడొక ప్రకటనచేస్తూ, ఈ వారాంతంలో ఇక్కడ కార్యవర్గం సమావేశానికి హాజరయ్యే రాజ్యసభ ఎస్.ఎస్.పి. నాయకులు తమ విభేదాలను విస్మరించి, ఐక్య సోషలిస్టు పార్టీ నిర్మాణానికి ప్రయత్నాలు చేయవలసిందిగా కోరారు

పి.ఎస్.పి. నిర్ణయం పట్ల ఐ.ఎస్.పి. హర్షం

న్యూఢిల్లీ, జూన్ 14— ఎన్. ఎస్. పి., పి. ఎస్. పి. ల విలీనీకరణ ఒప్పందాన్ని ప్రజా సోషలిస్టు పార్టీ జాతీయ కార్యవర్గం ఆమోదిస్తూ నిర్ణయించినందుకు ఇండియా సోషలిస్టు పార్టీ హర్షం ప్రకటించింది.

పార్టీ అధ్యక్షుడు శ్రీ చంద్రశేఖరన్ నేడొక ప్రకటనచేస్తూ, ఈ వారాంతంలో ఇక్కడ కార్యవర్గం సమావేశానికి హాజరయ్యే రాజ్యసభ ఎస్.ఎస్.పి. నాయకులు తమ విభేదాలను విస్మరించి, ఐక్య సోషలిస్టు పార్టీ నిర్మాణానికి ప్రయత్నాలు చేయవలసిందిగా కోరారు

"పన్నుల ఎగవేతను క్షమించేది లేదు"

ఈ విషయంలో ఎట్టి పత్తిడులు పనిచేయవని ఆర్థికశాఖ స్టేట్‌మంత్రి శ్రీ గణేష్ స్పష్టీకరణ

మద్రాసు, జూన్ 14—

పన్నులు ఎగవేసినట్టయితే క్షమించేదిలేదని, చర్యలు తైకొనడంలో తమపై ఏ పత్తిడి పనిచేయజాలదని కేంద్ర ఆర్థికశాఖ స్టేట్ మంత్రి శ్రీ కె ఆర్. గణేష్ నిన్న హెచ్చరించారు

ఇండియన్ ఓవర్సీస్ బ్యాంకి ఎనిమిదవ సంఘం వార్షిక సమావేశంలో ప్రసంగిస్తూ దేశాభివృద్ధి కార్యక్రమాన్ని అమలుపరచడానికి అవసరమైన వనరులను సమీకరించుటకుగాను పన్నుల ఉల్లంఘనలు బహాయిలు వసూళ్ళు బాగా ఉపకరిస్తాయని అన్నారు.

బ్యాంకుల జాతీయకరణ ప్రధాన లక్ష్యాలలో లఘు పరిశ్రమలకు సరళతర అవసరాలను నెరవేర్చడం, బ్యాంకులు నుంచి తీసుకొన్న ఋణాలను స్వాధీనపరచుకోవడం వ్యాపారానికి పెడుబడి పెట్టకుండా చేయడమని శ్రీ గణేష్ చెప్పారు.

పెద్ద పెద్ద ఋణాలు తీసుకొన్నవారిపై ఒక కన్నువేసి పుండడానికి ప్రత్యేక విభాగాలను నెలకొల్పాలని కూడా ఆయన సూచించారు.

బ్యాంకుల జాతీయకరణంవల్ల ప్రయోజనాలు కలగడంలో ఇతరిక బ్యాంకులు స్వీకరించాలని, జాతీయకరణం భారత రాజకీయాలకు బాగా ప్రతిబింబం చేసినందువల్ల బృహత్తర కృషి చేయాలని కూడా ఆయన సూచించారు.

జాతీయం చేసిన బ్యాంకులలో ఇటీవల జరిగిన కొన్ని సంఘటనలు జాతీయకరణం వల్ల విమర్శలకు దారితీసినాయని కూడా శ్రీ గణేష్ పేర్కొన్నారు.

పాకిస్తానుకు సోవియెట్ సహాయం

తూర్పు బెంగాల్‌లో భారీ విద్యుత్ పరికరాల ఫ్యాక్టరీ నిర్మాణానికి

న్యూఢిల్లీ, జూన్ 14—తూర్పుబెంగాల్‌లో భారీ విద్యుత్ పరికరాల ఫ్యాక్టరీ నిర్మాణానికి యంత్రాలు, ఇతర పరికరాలు ఇవ్వడానికి సోవియెట్ యూనియన్ ఇస్లామాబాదుకు సంసిద్ధత తెలిపినట్లు పాకిస్తాన్ టైమ్స్ పత్రిక వెల్లడించింది.

ఈ యంత్రాల సప్లయి లోగడ జరగవలసింది. బంగ్లా స్వాతంత్ర్యోద్యమం మూలంగా ఈ కార్యక్రమంలో ఆలస్యం జరిగింది.

కార్మికులకు గ్రాట్యుయిటీ పథకం

బిల్లు ప్రవేశపెట్టనున్నట్టు రాష్ట్ర కార్మిక మంత్రి శ్రీ జి. సంజీవరెడ్డి ప్రకటన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, జూన్ 14—

రాష్ట్రంలోని పరిశ్రమలలో పనిచేసే కార్మికులకు "గ్రాట్యుయిటీ పథకాన్ని" అమలుపరచేందుకు ఒక బిల్లును ప్రవేశపెట్టాలని రాష్ట్ర ప్రభుత్వం ఉద్దేశించినట్టు కార్మిక శాఖ మంత్రి శ్రీ జి. సంజీవరెడ్డి పత్రికలవారికి తెలిపారు.

ప్రస్తుతం న్యాయశాఖ సలహాలు ప్రాతిపదికగా ముసాయిదా బిల్లు తయారవుతున్నదని ఆయన చెప్పారు.

ఈ బిల్లు చట్టంగా రూపొందిన వెంటనే అమలులోకి వచ్చినప్పుడు, అనేక పారిశ్రామిక వివాదాలు ఎదిస్కారం కాగలవని శ్రీ సంజీవరెడ్డి అన్నారు. సమ్మెల సంఖ్య కూడా తగ్గగలదని ఆయన అన్నారు.

గ్రాట్యుయిటీ పథకాన్ని ప్రవేశపెట్టాలని చాలాకాలంగా కార్మికులు ఆందోళన చేస్తున్నారని ఆయన అన్నారు.

ఈ బిల్లు ప్రకారం, ప్రతి యజమాని, ఉద్యోగంలోనికి తొలగింపబడిన కార్మికునికి లేదా సర్వీసులో వుండగా చనిపోయిన సందర్భంలోగాని, లేదా 15 ఎండ్ల సర్వీసు తరువాత స్వచ్ఛికంగా రాజీనామా యిచ్చినవుడుగాని కార్మికునికి తప్పక గ్రాట్యుయిటీ చెల్లించాలని ఆయన అన్నారు.

ఇలాంటి బిల్లు కేరళలో వున్నదని. ఇప్పుడు పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం కూడా ఇలాంటి ఓటు తేవాలని ప్రయత్నిస్తున్నదని శ్రీ సంజీవరెడ్డి చెప్పారు.

రాష్ట్ర శాసనసభ బడ్జెట్ సమావేశం

జులై ఆఖరి వారంలో

హైదరాబాద్, జూన్ 14— రాష్ట్ర శాసనసభ బడ్జెట్ సమావేశం జులై ఆఖరి వారంలో జరగనున్నట్టు నేడిక్కడ తెలియవచ్చింది.

సమావేశం లేకేలను శాసనసభ సెక్రటేరియట్‌లో సంప్రతించిన మీమ్మట ముఖ్యమంత్రి నిర్ణయిస్తారు.

అఖిలాంధ్ర తప్పక చూడ
అమాయకురాలు
పతితమాంతకురాలు అని లోకం నిందించినా సహించింది!
కాళ్ళు తన కన్నకూతురి చనవరి కాదుంటే ఏ స్త్రీ హరించదలదు!
అన్నపూర్ణా థియేటర్స్
Geetha

న్యాయశాఖ సిబ్బంది వేతనాలు

హైకోర్టు తీరు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, జూన్ 14—

సమ్మెకాలంలో న్యాయశాఖ సిబ్బంది తమ వేతనాలు పొందడానికి వీలుగా హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి శ్రీ ఎస్. కొండారయ్య నేడు ఉత్తర్వులు జారీ చేశారు.

పంజాబ్‌లో రాష్ట్రపతి పాలన విధింపు

గవర్నర్ సిఫారసుకు కేంద్రం ఆమోదం

న్యూఢిల్లీ, జూన్ 14— పంజాబ్‌లో రాష్ట్రపతిపాలన విధించాలని పంజాబ్ గవర్నర్ డి. సి. పదాటేకేసిన సిఫారసును కేంద్ర క్యాబినెట్ నేడు ఆమోదించింది.

1971 జూన్ 15 మంగళవారం
శ్రీ విరోధికృతునామ సంవత్సర జ్యేష్ఠ బహుళ సప్తమి
సప్తమి రా॥ 7–59 శతభిషం॥ వ॥ 12–32
వర్జ్యం: సా॥ 6–31 నుంచి 8–05 వరకు

1971 జూన్ 16 బుధవారం
శ్రీ విరోధికృతు నామ సంవత్సర జ్యేష్ఠ బహుళ అష్టమి
అష్టమి॥ రా॥ 5–47 పూర్వాభాద్ర ఉ॥ 11–19
వర్జ్యం రా॥ 8–10 నుంచి 9–40 వరకు

ఆంధ్రజ్యోతి
"తమసో మా జ్యోతిర్గమయ"

బులాంద్ సార్ నిశ్చయం

సోషలిజం—ఇది మన దేశంలో దాదాపు అన్ని రాజకీయ పక్షాలకు తారకమంత్రం. సోషలిస్టు సమాజ స్థాపనే తమ లక్ష్యమని ఇవి చెబుతాయి; నక్సలైట్ల దగ్గరనుంచి, కొన్ని మితవాదపక్షాల వరకు హెచ్చు తగ్గు స్థాయిలలో సోషలిజం మంత్రాన్నే జపిస్తాయి

పాత కాంగ్రెసు, కొత్త కాంగ్రెసులు కూడా తమ లక్ష్యం సోషలిజమే అని చెప్పుకొనడంలో పోటీపడుతున్నాయి సోషలిజంపట్ల ప్రజలలో వున్న ఆకర్షణను గుర్తించబట్టే వినకట రోజులలో హిట్లర్ కూడా తనది "నేషనల్ సోషలిజం" అన్నాడు ఏమైనా ప్రస్తుతం మనదేశంలో సంయుక్త సోషలిస్టుపార్టీ, ప్రజా సోషలిస్టు పార్టీ, కేరళ సోషలిస్టు పార్టీ, ఇండియన్ సోషలిస్టు పార్టీ, రివల్యూషనరీ సోషలిస్టు పార్టీ మొదలైనవి ఎన్నో వున్నాయి

ఇన్ని రాజకీయ పక్షాలు వుండడం వాంఛనీయం కాదు ఇందువల్ల, ప్రజాస్వామ్యం సుస్థిరతకు భంగం కలుగుతుంది ఇన్ని పార్టీలు వుండడంవల్ల ఎన్నికల సమయంలో వోటర్లు గందరగోళంలో పడుతున్నారు.

ఈ విషయాలను దృష్టిలో పెట్టుకున్న పక్షంలో పి ఎస్.పి, ఎస్ ఎస్.పి లు విలీనం కావాలని మొన్న బులాండ్‌సార్‌లో ప్రజా సోషలిస్టుపార్టీ జాతీయ కార్యవర్గం చేసిన తీర్మానం సముచితమైనదని తోస్తుంది ఈ సందర్భంలో ఉభయపక్షాల నాయకులు రూపొందించిన ముసాయిదాకు పి ఎస్. పి జాతీయ కార్యవర్గం కూడా తన ఆమోదాన్ని తెలపడం ముదావహం.

ఈ రెండు పార్టీల విలీనీకరణవల్ల పెద్ద ప్రయోజనాలు సిద్ధించక పోవచ్చుగాని, దాదాపు ఒకే అభిప్రాయాలతో, ఒకే లక్ష్యంతో పనిచేస్తున్న రెండు పార్టీలు ఏకం కావడం వల్ల మనదేశ రాజకీయాలలో కొంత అస్థిర పరిస్థితి తగ్గిపోతుంది

ఇదే విధంగా దేశంలోని కాంగ్రెసేతర సోషలిస్టు పార్టీలు ఏకమైతే అవి ఒక బలీయమైన వర్గం కావడానికి అవకాశం కలుగుతుంది అది దేశ రాజకీయాలలో ఒక ముఖ్య పరిణామం కాగలదు

నిజానికి, ఈ రెండు సోషలిస్టు పార్టీల సమైక్యానికి చాలా కాలంగా ప్రయత్నాలు జరుగుతున్నాయి అయితే, సిద్ధాంతరీత్యా విభేదాల కంటె వ్యక్తిగత విభేదాలు ఈ పార్టీల ఏకీకరణకు అవరోధమౌతున్నందువల్ల, ఇంత కాలంగా అది పొసగలేదు. మొన్న లోకసభకు జరిగిన మధ్యంతరపు ఎన్నికలలో ఇవి రెండు తినడమే సమైక్యతాప్రతిపాదన ఫలించడానికి ఒక కారణం కావచ్చు.

ఈ రెండు పార్టీల విలీనీకరణ ప్రతిపాదనకు మొన్న కూడా కొన్ని అవరోధాలు ఏర్పడకపోలేదు శ్రీ రాజ్ నారాయణ్ వంటివారికి విలీనీకరణపట్ల ఆసక్తిలేదు తుదకు యు. పి ఎస్ ఎస్. పి నుంచి శ్రీ రాజ్ నారాయణ్ బహిష్కరణ జరిగిన గరువారనే ఈ ప్రతిపాదన బహిస్పష్టరూపం ధరించినట్టు తోస్తుంది

ఈ సందర్భంలో ఈ రెండు పార్టీల కార్యకర్తలేమి, నాయకులేమి ఒక విషయాన్ని గమనించాలి ఈ రెండు పార్టీలు విలీనం కావడం ఇది మొదటిసారి కాదు లోగడ రెండు, మూడు పర్యాయాలు వీటి విలీనీకరణ జరగడం, తిరిగి విడిపోవడం జరిగింది నిజానికి సంయుక్త సోషలిస్టు పార్టీ అన్న పేరు లోగడ ఒక సారి జరిగిన ఇలాంటి విలీనీకరణ సందర్భంలో ఏర్పడినట్టిదే. అందువల్ల, తిరిగి అలాంటి ప్రయోగం ఏర్పడకుండా జాగ్రత్తపడి మెలగవలసిన బాధ్యత ఉభయ పక్షాల నాయకులపైన, సభ్యులపైన విశేషంగా వున్నది

ఏమైనా, మన దేశ రాజకీయాలలో సిద్ధాంతాల కంటె వ్యక్తులకే ప్రాధాన్యత మివ్వడం జరుగుతున్నది. ఇది కొంతవరకు గాంధి, నెహ్రూల వారసత్వ ప్రభావమే అని చెప్పవచ్చు.

గాంధి, నెహ్రూల వ్యక్తిత్వ వైశిష్ట్యం వున్నవారు నేడు మన రాజకీయాలలో దాదాపు లేరని చెప్పవచ్చు. అందువల్ల, వ్యక్తుల ప్రాధాన్యం తగ్గి, సిద్ధాంతాలకు ప్రాబల్యం ఏర్పడితేనే కాని, మన రాజకీయాల కేమి, తద్వారా ప్రజాస్వామిక వ్యవస్థకేమి సుస్థిరత్వం లభించదు

9 మందిని ఒకే కాన్పులో కన్నతల్లి

నల్గురు మాత్రమే సజీవంగా వున్నారట

సిడ్నీ, జూన్ 14— ప్రసవించిన తొమ్మిది మంది పిల్లలలోను నల్గురు మాత్రమే సజీవంగా వున్నారు.

(ఒకే కాన్పులో తొమ్మిది పిల్లలు ఆస్ట్రేలియాకు చెందిన ఒకామెకు జన్మించిన సంగతి పాఠకులకు విదితమే)

ఇద్దరు పిల్లలు వెంటనే మరణించారు. శ్వాసకుసంబంధించిన అస్వస్థతవల్ల ముగ్గురు శిశువులు రాత్రి మరణించారు

ఇద్దరు పిల్లలు ఆరోగ్యం ఆందోళనకరంగా వున్నారట. మిగిలిన శిశువు ఎరిస్థితిలో ఎకరంగా వున్నదని డాక్టర్ల ప్రకటనవల్ల తెలుస్తున్నది.

తల్లి ఆరోగ్యం బాగానే వుంది.

జాకిర్ హుస్సేన్ జీవితంపై డాక్యుమెంటరీ చిత్రం

బొంబాయి, జూన్ 14— స్వర్గీయ డాక్టర్ జాకిర్ హుస్సేన్ జీవితాన్ని చిత్రీకరించడానికి ఫిల్మ్స్ డివిజన్ నిర్ణయించింది.

చిత్ర నిర్మాణం ప్రాథమిక దశలో వున్నదని, త్వరలో పూర్తిఅయి విడుదల కాగలదని ఫిల్మ్స్ డివిజన్ ప్రతినిధి ఒకరు ప్రకటించారు.

దేశబంధు సి. ఆర్. దాస్ జీవితానికి సంబంధించిన చిత్ర నిర్మాణం కొనసాగుతున్నట్టు కూడా చెప్పారు.

ఇర్వాన్, జూన్ 14— కడదిన కనిపారంనాడు అల్లాబ్‌పూర్ గ్రామం ఇర్వాన్ జిల్లా కొత్త కాంగ్రెసు నాయకుడు శ్రీ నబుర్ గాయోమ్. ఇద్దరు కార్యకర్తలు హత్య గావింపబడినందుకు రసనగా మొత్తం జిల్లాలో రేపు 12 గంటలపాటు బంద్ జరపాలని జిల్లా అధికార కాంగ్రెసు కమిటీ ప్రజల కోరింది.

"విదేశీ సహాయం లేనిదే కోలుకోవడం కష్టం"

తూర్పు బెంగాల్ సంఘటనలలో అయిదు వందల కోట్లు నష్టమైనట్టు పాక్ పత్రిక ఒప్పుకోలు

కలకత్తా, జూన్ 14—

తూర్పు బెంగాల్‌లో ఇటీవలి సంఘటనల మూలంగా అయిదు వందల కోట్ల రూపాయల మేరకు ప్రభుత్వ ఆస్తి నష్టమయిందని, విదేశీ సహాయం లేకుండా ఆర్థిక స్థితిని తిరిగి మెరుగుపరచడం కష్టమని పాకిస్తాన్ అబ్జర్వర్ పత్రిక వ్యాఖ్యానించింది.

ప్రయివేటు ఆస్తికి కూడా విపరీతమైన నష్టం జరిగిందని, మొత్తం ఆర్థిక వ్యవస్థకు తగిలిన దెబ్బ చాల తీవ్రంగా వున్నదని ఢాకా ఇంగ్లీషు దినపత్రిక సంపాదకీయ వ్యాసంలో వివరించింది.

రైలు, రోడ్డు మార్గాలకు జరిగిన అపారనష్టంతోపాటు పెక్కు ప్రముఖ పారిశ్రామిక సంస్థలు ధ్వంసం చేయబడినవని ఈ పత్రిక వ్రాసింది.

బ్యాంకుల నుంచి, ట్రెజరీల నుంచి దోచుకున్న రొక్కమే ఎంతో వుంటుందని ఈ పత్రిక పేర్కొంది.

చిటగాంగ్ రేవువద్ద తిరిగి మామూలుగా పని జరిగేట్లు చేయడానికి నౌకా దళాన్ని ఉపయోగించినట్టు తెలుస్తున్నది.

గత కొద్ది నెలలుగా రేవుకు చేరిన సరకులను దింపడంలో వీరు బాగా లాగుంటున్నట్టు ఒక వార్తా సంస్థ పేర్కొనింది.

"క్రమ పద్ధతిలో హిందువుల వధ"

న్యూఢిల్లీ, జూన్ 14— తూర్పు బెంగాల్‌లో పాక్ సైనికులు హిందువులను, బెంగాలీ ముస్లిమేతరులను ఒక క్రమ పద్ధతిలో వధిస్తున్నారని ఒక పాకిస్తాన్ జర్నలిస్టు చెప్పినట్టు బిబిసి ప్రకటించింది.

సైనికులచే దగ్ధం చేయబడిన పెక్కు గ్రామాలను తాను చూశానని కరాచి దినపత్రిక "మార్నింగ్ న్యూస్" సహాయ సంపాదకుడు ఆంథోని మస్కారెన్‌హాస్ "సండే టైమ్స్" పత్రికలో వ్రాసిన వ్యాసంలో వివరించాడు.

బంగ్లాదేశ్ మంత్రి కలకత్తాధాక

కలకత్తా, జూన్ 14— బంగ్లాదేశ్ ప్రభుత్వ విదేశాంగ మంత్రి ఖందకర్ ముష్తాక్ అహ్మద్ నిన్న ఇక్కడికి బంగ్లా దౌత్య కార్యాలయాన్ని సందర్శించారు.

దౌత్య కార్యాలయం పనిచేస్తున్న తీరు గురించి విచారణ జరిపి, పని ఇంకా మెరుగు పరచడానికి సలహాలను ఇచ్చారు.

తూర్పు బెంగాల్‌లో ఆగాఖాన్ పర్యటన

రావల్పిండి, జూ. 14—జాతీయాభ్యుదయ సమితిలో శరణార్థుల సమస్య పరిశీలన విభాగం హైకమిషనర్ ప్రిన్స్ ఆగాఖాన్ తూర్పు బెంగాల్‌లో పర్యటించి తిరిగి వచ్చారు.

ఇండియా నుంచి శరణార్థులను వెనుకకు రప్పించే విషయమై ఈయన యాహ్యాఖాన్‌తోను, ఉన్నతాధికారులతోను చర్చలు జరుపుతారు.

శరణార్థులకు ఇనాక్యులేషన్

రాయపూర్, జూన్ 14— మానా బాటా శిబిరంవద్ద పునరావాసం కల్పించబడిన 62,500 మంది బంగ్లా శరణార్థులకు కలరా ఇనాక్యులేషన్ చేసే నిమిత్తం 70 బృందాలను పంపారు.

శిబిరంవద్ద, చుట్టుప్రక్కల కలరా విరోధక చర్యలు పెద్దఎత్తున ప్రారంభించబడినవని రాయపూర్ జిల్లా కలెక్టరు చెప్పారు.

లండన్‌లో బంగ్లా యువకుల నిరసన ప్రదర్శనలు

లండన్, జూన్ 14— పాకిస్తానకు ఆర్థిక సహాయం నిలిపివేయాలని కోరుతూ ఇక్కడి అమెరికా ఎంబసీవారికి నిరసన లేఖ అందజేశారు.

బంగ్లాదేశ్ యువ సంఘం ఆధ్వర్యాన వందలాది బంగ్లాదేశ్ అభిమానులు ఊరేగింపులో పాల్గొన్నారు.

వేయిమందికి పైగా ప్రదర్శకులు ఎంబసీ వద్ద చేరారు. వీరిలో కొందరు ప్రతినిధులు ఎంబసీలోనికి వెళ్ళి నిరసన లేఖ అందచేశారు.

మారణకాండనుంచి అమాయకులైన ప్రజలను కాపాడవలసిన బాధ్యత వున్నదని వీరు లేఖలో వివరించారు.

కేరళలో అదనంగా మూడు సీట్లు

యాత్ర పతకాలను చేపట్టాలని కేంద్రం

తాత్కాలికంగా నిర్ణయించినట్లు వార్త.

62 కోట్లు ఖర్చుకాగల గృహ నిర్మాణ పథకాలు

హౌసింగ్ కార్పొరేషన్ ఆమోదించినట్టు లోకసభలో మంత్రి శ్రీ గుజ్రాల్ వెల్లడి

న్యూఢిల్లీ జూన్ 14—

గృహ నిర్మాణ సంస్థ 62 కోట్ల రూపాయలు ఖర్చు అయ్యే అయిదు పథకాలను ఆమోదించిందని కేంద్ర వర్క్స్, గృహ నిర్మాణశాఖ మంత్రి శ్రీ ఐ. కె. గుజ్రాల్ వెల్లడించారు.

ఈ సంస్థకు రాష్ట్ర ప్రభుత్వం నుంచి, హౌసింగ్ బోర్డుల నుంచి అయిదు వందల కోట్లు వ్యయమయే 120 గృహ నిర్మాణ పథకాల ప్రతిపాదనలు అందినవి.

లోకసభలో శ్రీ పి. గంగాదేవ్ అడిగిన ప్రశ్నకు జవాబుగా శ్రీ గుజ్రాల్ ఈ విషయం చెప్పారు.

సంస్థ ఇచ్చే ఋణాలు పథకాలలోని అంశాలను బట్టి వివిధ రకాలుగా వుంటాయని, మురికి వాడల ప్రాంతాలలో నివసించే పథకాలకు వడ్డీ తక్కువగా వుంటుందని ఆయన అనుబంధ ప్రశ్నలకు జవాబుగా చెప్పారు.

బ్యాలట్ పత్రాల వ్యవహారం

ఇటీవల చండీఘర్‌లో మిగులు బ్యాలట్ పత్రాలు దొరికిన సంఘటనపై దర్యాప్తు జరుగుతున్నదని ఈ సందర్భంగా మిగులు పత్రాలను దించివేయవలసిందిగా ఎన్నికల కమిషన్ చేసిన ఉత్తర్వులను అమలు జరపడంలో విఫలులైనారని ముగురు ఉద్యోగులపై రాజీనామా చేశారని రాజ్యసభలో న్యాయశాఖ స్టేట్ మంత్రి శ్రీ నీతిరాజ్ సింగ్ చౌధరి శ్రీమాన్ సింగ్ వర్మ ప్రశ్నకు జవాబుగా చెప్పారు.

కేంద్ర ప్రభుత్వం దర్యాప్తు జరపాలన్న సూచనను ఆయన తోసిపుచ్చారు.

అంతకుముందు న్యాయ శాఖ మంత్రి శ్రీ గోఖలే మాట్లాడుతూ అనవసర బ్యాలెట్ పత్రాలు వుండడంలో కొత్త ఏమీలేదని, ఇతర రాష్ట్రాలలో అయితే కొద్దిపాటి పత్రాలు అదనంగా ముద్రించగా పంజాబ్‌లో రెండు కారణం మాత్రమే మిగులు పత్రాలుముద్రించారని శ్రీ గోఖలే చెప్పారు.

చండీఘర్ నుంచి సిమోర్ వెడుతున్న బ్యాగ్స్ సీల్స్ తెరవబడినవన్న ఆరోపణను ఆయన ఖండించారు.

బియాస్, సట్లెజ్ నదుల అనుసంధాన కార్యక్రమం

సిధుల కొరత, ఉక్కు సప్లయి లోటువల్ల పూర్తికావడానికి మరొక ఏడాది ఆలస్యం

చండీఘర్, జూన్ 14—

భాక్రానంగల్ ప్రాజెక్టుకు ప్రస్తుతంగల విద్యుదుత్పాదకశక్తిని నేద్యవు నీటి సప్లయి తాహతును పెంచడానికి సట్లెజ్-బీయాస్ నదులను కలిపే ప్రాజెక్టు నిర్మాణానికి తీవ్రమైన ఉక్కుకొరత ఏర్పడింది. ఇందువల్ల ఇంతకు పూర్వమే నిర్మాణం గడువును పొడిగించినా ఇప్పుడు కూడా కార్యక్రమం ప్రకారం పూర్తి కాదని అనుకుంటున్నారు ఈ రెండు నదుల సంధానం వల్ల బీయాస్ నీరు సట్లెజ్‌లో కలుస్తుంది.

సిధులకొరత, సిమెంటులు త్రవ్వవలసిన దుర్వేధ్యమైన పర్వతాలు విదేశాలనుంచి యంత్రాలు, విడిభాగాలు రావడం ఆలస్యం. కార్మికుల ఇబ్బందుల కారణంగా ఈ ప్రాజెక్టు నిర్మాణం గడువును పరోక్ష సంవత్సరంపాటు పొడిగించారు.

ప్రణాళికలో ఇంతటి ప్రాజెక్టు ఇదే. దీనికి దీని నిర్మాణం 1972 నాటికి పూర్తి కావాలి. ప్రాజెక్టులో విద్యుదుత్పాదక శాఖ ప్రణాళిక విభాగం 1973 మార్చి నాటికి నిర్ధారించారు

ప్రాజెక్టు నిర్మాణ కార్యక్రమం సవరించబడింది. ఈ కార్యక్రమం ప్రకారం 1973 డిసెంబరు నాటికి పూర్తికావాలి. 1974 మార్చి నాటికి పెండటి విద్యుత్ ఉత్పాదక విభాగం పనిని ప్రారంభించారు.

ప్రాజెక్టు ప్రాంతాన్ని విలేకరులు ఇటీవల సందర్శించారు.

ప్రస్తుతం ప్రాజెక్టుకు ఎదుర్కొంటున్న తీవ్రమైన సమస్య విడులు లేకపోవడం కాదని ఉక్కు లేకపోవడమేనని ప్రాజెక్టు మేనేజర్ శ్రీ టి. ఆర్. పట్టా విలేకరులతో అన్నారు.

"కనీసం అంగళమైనా వ్యవహారాలు ఇనుమును బహుకాగ్రతగా వాడుతున్నాం." అని అన్నారాయన.

ప్రాజెక్టు నిర్మాణ వ్యయంకూడా రెట్టింపు పెరిగింది. నిర్మాణానికి 1965 లో అంచనా వేసినప్పుడు 98 కోట్లు వ్యయం అవుతుందనుకొన్నారు. ఇప్పుడు ఇదే ప్రాజెక్టు పూర్తి కావడానికి పందొమ్మిది రూపాయలు వ్యయం కాగలదని అంచనా.

దీనికి కారణం 1966 లో నున రూపాయి విలువను తగ్గించడమే. అంతేకాకుండా కూలి నాలి వేతనాలు పెరగడం, ఉక్కు, సిమెంటు ధరలు పెరగడం కూడా తోడ్పడినాయి.

ఇన్ని ఇబ్బందులు వున్న ఈ బృహత్తరమైన ప్రాజెక్టును నిర్మించడానికి దక్షమైన పర్వతాలతో కూడిన ఈ ప్రాంతంలో ధారతీయి ఇంజనీర్లు, కార్మికులు ప్రశంసార్హమైన, చిరస్మరణీయమైన సేవ చేస్తున్నారు.

ధర్మతేజపై 6 లక్షల 70 వేల వ్యయం

ఇండియాను తీసుకొని రావడానికి

న్యూఢిల్లీ, జూన్ 14— జయంతి షిప్పింగ్ కంపెనీ మాజీ చైర్మన్ డాక్టర్ ధర్మతేజను ఇండియాకు తీసుకొని రావడానికి ఇంతవరకు 6 లక్షల 70 వేల రూపాయలు ఖర్చు అయినట్టు విదేశ వ్యవహారాల ఉపమంత్రి శ్రీ సురేంద్రపాల్ సింగ్ నేడు లోకసభలో ఒక లిఖిత పూర్వకమైన సమాధానంలో తెలియజేశారు.

"కనీసం అంగళమైనా వ్యవహారాలు ఇనుమును బహుకాగ్రతగా వాడుతున్నాం." అని అన్నారాయన.

న్యాయస్థానాలకు 2 లక్షల 98 వేల 400 రూపాయలు లండన్‌లోని హైకమిషనర్ ఇంకా చెల్లించవలసి వున్నదని కూడా ఆయన పేర్కొన్నారు.

న్యూఢిల్లీ, జూన్ 14—రాజస్థాన్, మధ్యప్రదేశ్‌లలో మలేరియా ఉధృతంగా పెరిగిపోతున్నందుకు కేంద్ర ఆరోగ్య శాఖమంత్రి శ్రీ ఉమాశంకర్ దీక్షిత్ నేడు లోకసభలో ఆందోళన వ్యక్తం చేశారు.

హరిజనులకు గృహ వసతి కల్పించడానికి రెండు కోట్లు

శ్రీ బహ్మానందరెడ్డి వెల్లడి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, జూన్ 14— హరిజనులకు గృహవసతి కల్పించడానికి గత సంవత్సరం 1.5 కోట్లు ఖర్చు పెట్టామని, ఈ సంవత్సరం రెండుకోట్లు కేటాయించాలని నిర్ణయించామని ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి తెలియజేశారు.

సంగారెడ్డి కుటుంబ నియంత్రణ వారుకు అయన ప్రారంభోత్సవం చేశారు. ఈ భవనాల నిర్మాణానికి 3.9 లక్షల ఖర్చు అయింది. 20 పడకలతో కూడిన ఈ ఆస్పత్రిలో కుటుంబ నియంత్రణ శస్త్రచికిత్సలు చేయడానికి అవకాశాలు కల్పించారు.

హరిజనుల కోసం రాష్ట్రంలో గత సంవత్సరం 25 వేల ఇళ్ళు నిర్మించడం జరిగిందని, ఈ సంవత్సరం కూడా మరికొన్ని నిర్మిస్తారని మంత్రి చెప్పారు.

పట్టణాభివృద్ధి పథకాలకు సమితి అధ్యక్షుడు శ్రీ పి. రామచంద్రారెడ్డి స్వాగతం చెప్పారు.

మెదక్ జిల్లా కలెక్టర్ శ్రీ ఎస్ చక్రవర్తి జిల్లా అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు

కాంగ్రెసును పటిష్టం చేయడానికి చర్యలు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, జూన్ 14— కాంగ్రెస్ సంస్థను గ్రామ, తాలూకా, జిల్లా స్థాయిలలో పటిష్టం చేయడానికి ఇది చక్కని తరుణమని ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి అన్నారు.

జిల్లా కాంగ్రెస్ కార్యకర్తల సమావేశంలో ప్రసంగిస్తూ సమాజంలో వచ్చిన మార్పులతోపాటు పార్టీ కార్యకర్తలుకూడా అనుగుణంగా మారాలని ఆయన అన్నారు.

సభకు శ్రీ ఎ. రామచంద్రారెడ్డి అధ్యక్షత వహించారు

తెలంగాణాలో కాంగ్రెసుకు పూర్వంవున్న బలంకూడిక తిరిగి సంపాదించాలని ఆయన సూచించారు.

'సినిమాయ'

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, జూన్ 14— సినిమాలలో చేరాలి, లేక కొంచెం వేషైనా షూటింగ్‌లో పాల్గొనాలన్న ఆశ్యాసకు పోయి మొదటికే మోసం తెచ్చుకొన్న సంఘటన ఒకటి ఇటీవల ఇక్కడ జరిగింది

పెళ్ళి సందర్భంగా కేరళ నుంచి హైదరాబాదు వచ్చిన ఒక కుటుంబం పాలార్ బంగ్ స్యూకియం చూసేందుకు వెళ్ళింది

దొరబాబులవలె తయారైన ఇద్దరు మోసగాళ్ళు వాళ్ళని షూటింగ్‌లోకి దాంనైపుణ్యంగా దించారు.

తాము తీస్తున్నవర్ణచిత్రం షూటింగ్ సరంగా ఫి ఆఖరాబాదు ప్రాంతంలో జరుగుతున్నట్టు, తమకు కలిగిన ఈ పరిచయానికి గుర్తుగా తమ చిత్రంలో కల్పించే ఒక బృందంలో ఈ కుటుంబీకులకు అవకాశం కల్పిస్తామని అన్నారు.

వాళ్ళని షూటింగ్ జరిగే ప్రాంతానికి రావలసిందిగా కోరారట.

కుటుంబీకులలో ఒకరికి గల నగను చూపిస్తూ ఇది వజ్రపు తాలలో బాగుంటదని తీయించారట. వాటిని జాగ్రత్తగా దాచవలసిందని ఒక బాళీ కవరు అందచేశారట.

కుటుంబంలోని స్త్రీలకు గల ఆభరణాలను కూడా తీయించి ఆ కవరులో దాచమన్నారట.

ఆ సమయంలో పెద్దపెద్ద నటీమణుల వివరాలు చెబుతూ వారి దృష్టిని మరల్చి ఆ కవరును మార్చారట.

తాము చెబుతున్నట్లుగా చెప్పి ఆ షూటింగ్ జరుగుతున్న ప్రదేశానికి రావాలని పదే పదే కోరుతూ వెళ్ళిపోయారు.

సినిమాలో కనిపించవచ్చునని ఆశపడ్డ ఆ కుటుంబీకులు అక్కడకు వెడితే ఎవరు కన్పించలేదట. కవరు విప్పి చూస్తే నగలకు బదులు రాళ్ళు కనిపించాయట

కథ అంటే ఈసంఘటన నగరంలోనే జరిగినట్లు ఈ వారం నగరపోలీసు కమిషనర్ విడుదలచేసిన బులిటెన్‌వల్ల తెలుస్తున్నది.

ఈ మోసగాళ్ళలో ఒకనికి 35 సంవత్సరాలు మరొకనికి 20 సంవత్సరాలు వుంటాయని తెలుస్తున్నది.

టూరిస్టు పోలీసులు మోసగాళ్ళ కోసం గాలిస్తున్నారు.

కడచిన సంవత్సరం ఇలాంటి సంఘటనే నెహ్రూ జూలాజికల్ పార్కులో జరిగింది.

'ప్రొక్యూర్‌మెంటు ధరపై రైతులకు పూర్తి మేలు'

ప్రభుత్వం నిర్ణయం గురించి లోకసభలో సేట్ మంత్రి శ్రీ ఎ. పి. షిండే హామీ

న్యూఢిల్లీ, జూన్ 14— ఆహారధాన్యాల ప్రొక్యూర్‌మెంటు వాటి రవాణా విషయం గురించి ప్రభుత్వం నిరంతరం జాగరూకతతో వ్యవహరిస్తుందని, ప్రొక్యూర్‌మెంటు ధరలకు రైతులు పూర్తిగా లాభించేటట్లు అన్నివిధాల ప్రయత్నాలు చేస్తుందని కేంద్ర వ్యవసాయ శాఖ సహాయ మంత్రి శ్రీ ఎ. పి. షిండే నేడు లోకసభకు చెప్పారు.

ప్రభుత్వం నిర్ణయించిన ధరలకు రైతులు వద్దనున్న మొత్తం ధాన్యాన్ని ప్రొక్యూర్ చేయడం లేదని, ప్రొక్యూర్ అయి వున్న సరుకు తరలింపడంలేదని ఉత్తరప్రదేశ్ ఎంబాట్ మధ్యప్రదేశ్, హర్యానా తదితర రాష్ట్రాలలోని రైతులకు అమ్మకం ధరను చెల్లించడంలేదు. పిర్యాదు చేస్తూ ఎవరి శర్మ మరికొందరు సభ్యులు తెచ్చిన కాల్-అటెన్షన్ తీర్మానంపై ప్రకటన చేస్తూ మంత్రి పై విషయాలు చెప్పారు.

ప్రస్తుతం రాబోయే సీజన్ కేంద్ర ఆహార కార్పొరేషన్ జూన్ ఎనిమిదవ తేదీవరకు 38 లక్షల టన్నుల గోధుమ కొన్నదని మంత్రి చెప్పారు.

గత సంవత్సరంలో ప్రొక్యూర్‌మెంటు తన్న ఇప్పటివరకు ఈ ఏడాది ప్రొక్యూర్‌మెంటు ఎక్కువని ఆయన అన్నారు.

దీనివల్ల ఉత్పత్తిదారులకు గిట్టుబాటు ధరలు గ్యారంటీ చేయాలన్న హామీని క్రమక్రమం నెరవేర్చుతున్నదని స్పష్టమవుతుందని మంత్రి శ్రీ షిండే అన్నారు.

బియ్యం మండలాల రద్దు ప్రతిపాదన త్రోసివేత

న్యూఢిల్లీ, జూన్ 14— బియ్యం మండలాలను రద్దు చేయాలన్న సూచనను ప్రభుత్వం తిరస్కరించింది. అయితే నెగ్లెక్టెడ్‌లో ముఖ్యమంత్రుల సమావేశంలో పరిస్థితిని సమీక్షించగలరని హామీ నిచ్చారు.

"బియ్యం మండలాల గురించి నడి ఉండగానికి ఇది సమయం కాదు అని వ్యవసాయ శాఖ స్టేట్‌మంత్రి శ్రీ ఎ. పి. షిండే లోకసభలో సావకాశ తీర్మానం ప్రతిపాదించిన శ్రీ ఎ. కె. దేవ్‌కు చెప్పారు.

తూర్పు బెంగాల్ సంక్షోభం పరిష్కారానికి రాజకీయ చర్యలు

సమితికి బ్రిటిష్ పత్రిక సూచన

లండన్, జూన్ 14— తూర్పు పాకిస్తాన్ సంక్షోభం పరిష్కారం విషయంలోను, శరణార్థుల సమస్య విషయంలోను అవసరమయ్యేటైన రాజకీయ చర్యలు గైకొనాలని గార్డియన్ వార్తాపత్రిక బహ్యరాజ్య సమితికి సూచించింది.

బెంగాల్ విషాద గాథ అన్న శీర్షికతో ఒక సంపాదకీయం వ్రాస్తూ, సమితి తన ఆశయాలకు అనుగుణంగా పని చేయాలంటే ఇటువంటి సమస్యల పరిష్కారానికి ప్రయత్నించాలని బ్రిటిష్ పత్రిక వ్యాఖ్యానించింది.

హత్యాకాండ నిలిపివేయాలని, బంగ్లా నాయకులను విడుదల చేయాలని పత్రిక ప్రెసిడెంట్ యాహ్యాఖాన్‌కు సూచించింది.

పాక్‌సైన్యంలో అంతఃకలహాలు

రంగపూర్ రంగంలో పంజాబీ, బెలూచీ దళాల మధ్య కొట్లాట

ముజీబ్‌నగర్, జూ. 14— బంగ్లాదేశ్‌లోని రంగపూర్ రంగంలో పంజాబీ బెలూచీ సైనికదళాల మధ్య కొట్లాటలు జరుగుతున్నాయని స్వాధీన బంగ్లాబెతార్ కేంద్రం వెల్లడించింది.

ఒక గ్రామంపై దాడికి పంజాబ్ దళాలను అనువరించడానికి బెలూచీ దళాలు తిరస్కరించడం కొట్లాట చెలరేగింది. ఇటువంటి కొట్లాటలు కొమిల్లా, దినాజ్‌పూర్ రంగాలలో కూడా జరిగినవి.

తూర్పు బెంగాల్‌లో సైన్యం అత్యాచారాలు

యాహ్యాఖాన్ ఒప్పుకోలు

లండన్, జూన్ 14— తూర్పు పాకిస్తాన్‌లో తన సేనలు క్రూరంగా, తొందరపాటుగా వ్యవహరించినవని పాకిస్తాన్ ప్రెసిడెంట్ యాహ్యాఖాన్ ఒప్పుకున్నారని బ్రిటిష్ పార్లమెంటు సభ్యురాలు జి. నైట్ వెల్లడించారు.

మరి ఇద్దరుగురు ఎం. పి. లతోపాటు ప్రెసిడెంటు యాహ్యాఖాన్‌తో అమెరికాలో సేపు చర్చలు జరిపారు. ఈ విషయాలను ఆమె డెయిలీ టెలిగ్రాఫ్ పత్రికలో ప్రచురించిన ఒక వ్యాసంలో వివరించారు.

పాకిస్తాన్ సైన్యానికి కారకులైన వ్యక్తిగా పేరు పొందడం తనకు ఇష్టం లేదని యాహ్యాఖాన్ చెప్పినట్టు ఆమె వెల్లడించారు.

అభివృద్ధి చర్యల అమలుకు రాజ్యాంగం సవరణ

ప్రభుత్వం పరిశీలిస్తున్నదని లోకసభలో కేంద్ర న్యాయశాఖ మంత్రి శ్రీ గోఖలే ప్రకటన

న్యూఢిల్లీ, జూన్ 14— ఆర్థిక, సామాజికన్యాయం సాధించే పరిధిలో వివిధ కార్యక్రమాలను అమలు జరిపే నిమిత్తం రాజ్యాంగం సవరణ అవసరమని న్యాయశాఖ మంత్రి శ్రీ గోఖలే రాజ్యసభలో చెప్పారు.

అయితే రాజ్యాంగంలో ఏ ఏ ఆర్టికల్స్‌ను సవరిస్తారనే అంశాన్ని ఏ విధంగా సవరిస్తారన్న అంశాన్ని వెల్లడించడానికి ఆయన తిరస్కరించారు.

శ్రీ కృష్ణ కాంత్ పదే పదే ప్రశ్నించినప్పటికి రాజ్యాంగం సవరణ అవసరం గురించి ప్రభుత్వం పరిశీలిస్తున్నదని మాత్రమే ఆయన చెప్పారు.

"మంత్రివర్గం ఈ విషయం పరిశీలిస్తున్నది. అయితే ఏ ఆర్టికల్‌ను ఏ విధంగా సవరిస్తున్నారన్న విషయం నేను వెల్లడించ జాలను" అని ఆయన అన్నారు.

గోలక్‌నాథ్ కేసులో సుప్రీం కోర్టు తీర్పు వల్ల ఏర్పడిన చిక్కులను అధిగమించడానికి ప్రభుత్వం ఏమి చర్యలు గైకొనాలని యోచిస్తున్నదని శ్రీ కృష్ణ కాంత్ ప్రశ్నించారు.

"గోలక్‌నాథ్ కేసులో తీర్పు వల్ల ఏర్పడిన చిక్కులను గురించి ప్రభుత్వానికి పూర్తిగా తెలుసు. ఈ అంశంపై మేము తీవ్రంగా యోచిస్తున్నాం. ఇంతకంటె నేను ఏమీ చెప్పజాలను" అని ఆయన అన్నారు.

మంత్రివర్గం జరిపే చర్చల అంశాలను రహస్యంగా వుంచాలని అందువల్ల వివరాలను చెప్పజాలనని ఆయన అన్నారు.

ఉద్యోగాలపట్ల కులాల ఆసక్తి

మద్రాసు, జూన్ 14— మద్రాసు నగరంలో ఉద్యోగినుల సూటికి 27 మందికి పైగా కాలక్షేపం కోసం ఉద్యోగాలు చేస్తున్నారు. 37 మంది స్వాతంత్ర్యదినం కోసం ఉద్యోగాలు చేస్తున్నారు అంతేకాని ఆర్థిక బాధల వల్ల మాత్రం కాదు. అయితే ఈ చె

వచ్చే శాసనసభల ఎన్నికలకు సన్నాహాలు

ప్రదేశ్ అధ్యక్ష, కార్యదర్శులకు పాత కాంగ్రెసు ఆదేశం

("ఆంధ్రజ్యోతి" ప్రత్యేక ప్రతినిధి) న్యూఢిల్లీ, జూన్ 13—

వచ్చే సంవత్సరం దాదాపు అన్ని రాష్ట్రాలలో జరిగే అసెంబ్లీ ఎన్నికలకు పాత కాంగ్రెసు ఇప్పటినుంచి సన్నాహాలను ప్రారంభించింది.

వచ్చే ఒకటి, రెండు నెలలలో అభ్యర్థుల జాబితాను సిద్ధంచేయవలసిందిగా ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షులను కోరడం జరిగింది.

పాత కాంగ్రెసు ప్రదేశ్ అధ్యక్ష కార్యదర్శుల రెండు రోజుల సమావేశం నేడు ముగిసింది.

అభ్యర్థులను ఖరారుచేయడంలో ఆయా సామాజిక వర్గాలలో అన్ని వర్గాల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకోవాలని ఈ సమావేశంలో నిర్ణయించారు.

తమిళనాడు మినహా దాదాపు అన్ని రాష్ట్రాల అసెంబ్లీలకు ఎన్నికలు జరగవచ్చునని పాత కాంగ్రెసు నాయకులు భావిస్తున్నారు.

బీహార్, యు. పి. లలోకూడా ఎన్నికలు జరగవచ్చునని పాత కాంగ్రెస్ కార్యదర్శి శ్రీ ఎస్. డి. మిశ్రా అన్నారు.

రాజ్యాంగంలోని ప్రాథమిక హక్కులను సవరించే అధికారం పార్లమెంటుకు వున్నదా అనే సమస్యపై ఏకాభిప్రాయం కుదరలేదని అంటున్నారు.

ఆ సమస్యపై పార్టీ వర్కింగ్ కమిటీని ఒక నిర్ణయం గైకొనాలని తీర్మానించారు.

రాజ్యాంగ సవరణకు శ్రీ మురార్జీ దేశాయ్ ప్రాతిపాదికమైన వ్యక్తపరిచారు.

ఆరుగొలను సర్పంచ్ అపహరణ

సాయుధ ముఠా కార్లమీద వచ్చిన వైనం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

విజయవాడ, జూన్ 13— ఆరుగొలను సర్పంచ్ శ్రీ ముప్పూరు రాదయ్యను నిన్న రాత్రి రెండు గంటల సమయంలో సాయుధులైన కొంతమంది ఇంటిపక్కనుంచి బలవంతాన ఎత్తుకొనిపోయినట్టు నేడు ఇక్కడ తెలిసింది.

రాత్రి రెండు గంటలకు ఈ దెబ్బ, బల్లాలు, తుపాకులు చేతపుచ్చుకొని అరు కార్లలో అడుగులను చేరుకొన్నారని, ఆ కార్లను పంచాయతీ కార్యాలయం వద్ద నిలిపివేసి, ఒకటి, రెండు కార్లలో సుమారు 15 మంది సర్పంచ్ ఇంటికి చేరుకొని వీధిగుమ్మం తట్టడానికి ప్రయత్నించినట్టు తెలిసింది.

పంచాయతీ సర్పంచ్, అతని భార్య, పిల్లలు వరండాలో పడుకొనివున్నారని, అలికిడివిని భార్య నిద్రనుంచిలేచి దొంగలు, దొంగలు అని అరవగా, ఆమెను కత్తితో ఒకటిన్నకొట్టి నోటిలో గుడ్డలు క్రుక్కినట్టు, అంతలో ఆమె భర్తకు మెలకువరాగా అతనిని సాయుధులైన దుండగులు అందరు ఎక్కమైన కాళ్ళు, చేతులు పట్టుకొని బయటకు తీసుకువచ్చి కారు ఎక్కించినట్టు తెలిసింది.

ఇంతలో సుమారు 15 లేక 20 మంది గ్రామస్థులు కారును అడ్డుకొయిందడానికి ప్రయత్నిస్తున్న సమయంలో రెండురౌండ్లు తుపాకులను పేల్చగా, గ్రామస్థులు భయభ్రాంతులై అక్కడినుంచి చెదరిపోయినట్టు తెలిసింది.

పంచాయతీ ఆఫీసువద్ద వున్న కార్లలో సహా సాయుధ ముఠా వెళ్ళిపోయింది.

అనంతరం గ్రామస్థులు అక్కడనుంచి 14 కి. మీటర్ల దూరంలో వున్న పీరవల్లి పోలీసు స్టేషనుకువెళ్ళి రిపోర్టు చేశారట. అందుపై వాడువద్ద మార్గ మధ్యంలో వదలి వేసిన రెండు కాళీకార్లను పట్టుకొన్నట్టు తెలిసింది.

ఈసాయుధముఠా కార్లలో రాత్రి సుమారు 11 గంటల సమయంలో విజయవాడ నుంచి బయలుదేరినట్టు, ఆరుగొలను పని ముగించుకొన్న అనంతరం విజయవాడ మీదుగా మైలవరం గ్రామంవైపుకి వెళ్ళినట్టు చెబుతున్నారు. దాడిలో పాల్గొన్న కార్లలో రెండు జీప్పులు కూడా కలవని అంటున్నారు.

వీరవల్లి పోలీస్ స్టేషన్ సబ్ ఇన్‌స్పెక్టర్ శ్రీ యస్. బి. పి. జీవాజి, మూడో వీధి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శ్రీ కె. నాంబిరాజ మోహన్ ప్రభృతులు కేసు రికార్డు చేసుకొని దర్యాప్తు ప్రారంభించారు.

బీహార్ ప్రభుత్వానికి పి. ఎస్. పి. మద్దతు ఉపసంహరణ

శ్రీ భోలాపస్వాన్ శాస్త్రి మంత్రివర్గానికి ప్రమాదంలేదట

పాట్నా, జూన్ 13— బీహార్ అధికార ప్రగతి ఓదాయక్ దళానికి పి. ఎస్. పి. పక్షపు ఉపసంహరణవలన శ్రీ భోలాపస్వాన్ శాస్త్రి ప్రభుత్వానికి, ప్రమాదం లేదని బీహార్ కొత్త కాంగ్రెసు లెజిస్లేచర్ పార్టీ నాయకుడు మంత్రి శ్రీ రాదీ జైపాల్‌సింగ్ యాదవ్ అన్నారు.

బీహార్ అసెంబ్లీలోని 318మంది సభ్యులలో 160 ప్రగతి ఓదాయక్ దళ ప్రభుత్వాన్ని 190 మంది సమర్థిస్తున్నారని ఆయన అన్నారు.

ఇండియన్ ఎయిర్ లైన్స్ విమాన చార్జీల పెరుగుదల

15 శాతానికి మాత్రమే ఆర్థికశాఖ అనుమతి

న్యూఢిల్లీ, జూన్ 13— తూర్పు రంగం మినహా దేశంలోని అన్ని రంగాలలోను ఇండియన్ ఎయిర్ లైన్స్ నడిపే ఓడరేవు చార్జీలను మార్చికి 15శాతాలు పెంచాలన్న ప్రతిపాదనకు కేంద్ర ఆర్థిక శాఖ ఆమోదించింది.

తూర్పు ప్రాంతంలో చార్జీల పెరుగుదలను ఏడు శాతం మేరకు పరిమితం చేశారు.

28 కారణ పరమ చార్జీల పెంపుదారికి సమీప భైన్స్ అనుమతిలేదు.

కేరళ సోషలిస్టు ఫ్రంట్ పార్టీల నాయకుల సమావేశం

ఐక్యతా ప్రతిపాదనపై చర్చలు

కొచ్చిన్, జూన్ 13— ఎస్. ఎస్. పి., ఎల్. ఎస్. పి., కె. టి. పి., కె. ఎస్. పి., కె. కె. పి.లతో కూడిన సోషలిస్టు ఫ్రంట్ నాయకులు నేడిక్కడ సమావేశమై అన్ని పార్టీలు ఒకే సంఘంగా విలీనం అయ్యే సమస్యను గురించి చర్చించారు. అయితే నిర్ణయం ఏదీ చేయలేదు.

సమావేశం అనంతరం ఫ్రంటు ప్రతినిధి ఒకరు విలేకరులతో మాట్లాడుతూ, చర్చలు ఇంకా కొనసాగుతాయని చెప్పారు.

ఫ్రంటు కన్వీనర్ శ్రీ కన్నిరాము కుంజు సమర్పించిన, ప్రస్తుత రాజకీయ పరిస్థితిపైన, జాతీయస్థాయిలో సోషలిస్టు పార్టీల ఐక్యతా ప్రతిపాదన విషయం సమావేశంలో చర్చించారు.

నేడు జరిగిన సమావేశంలో శ్రీ కైకారా మన్నుత్తేరి, (ఎస్. ఎస్. పి.), శ్రీ పి. శ్రీధరన్ (కె. టి. పి.), శ్రీ టి. వెల్లింగ్‌టన్ (కె. టి. పి.), శ్రీ పి. ఎస్. థామస్ (కె. ఎస్. పి.), శ్రీ ఎం. ఎం. థామస్ (కె. కె. పి.) పాల్గొన్నారు.

ఫ్రంట్ పార్టీల నాయకుల, కార్యవర్గ సభ్యుల, కొనసభ్యుల సమావేశం జులై 12 వ తేదీన త్రివేంద్రంలో జరుగుతుంది.

విద్యార్థులపై పశ్చిమ పంజాబ్ ప్రభుత్వ ఆంక్షలు

న్యూఢిల్లీ, జూన్ 13— రాజకీయాలలో విద్యార్థులు పాల్గొనడాన్ని, వారిని ప్రేరేపించడాన్ని నేరంగా పరిగణిస్తూ ఎత్తివేసిన పంజాబ్ ప్రభుత్వం నేడు ఉత్తర్వు చేసింది.

కొత్తగా ఎన్నికైన ఉత్తర విద్యార్థుల అసెంబ్లీ తొలి సమావేశం 11వ తేదీన ప్రారంభమైనట్లు హానోలు రేడియో ప్రకటించింది.

'ఈమాత్రపు బడ్జెట్‌ను మురార్జీ ప్రవేశపెట్టగలరు'

రాజ్యసభలో ఎస్. జి. గోరే వ్యాఖ్య: ప్రభుత్వ ప్రతిపాదనలకు శ్రీ చవాన్ సమర్థన

న్యూఢిల్లీ, జూన్ 14—

ఈ ఏడాది బడ్జెట్ ప్రతిపాదనలను రూపొందించడంలో "సోషలిస్టు రాజ్యాన్ని" సృష్టించుకోవాలని ప్రజలు యిచ్చిన ఆదేశాన్ని ప్రభుత్వం సదా మనసులో పెట్టుకొన్నదని ఆర్థిక మంత్రి శ్రీ చవాన్ నేడు రాజ్యసభలో బడ్జెట్‌పై చర్చకు సమాధానమిస్తూ చెప్పారు.

సోషలిజాన్ని, సోషలిస్టు రాజ్యాన్ని ఏర్పాటుచేసుకోవాలనే లక్ష్యసాధన వైపుగానే బడ్జెట్ ప్రతిపాదనలను రూపొందించడంలో ప్రభుత్వం కృషిచేసిందని శ్రీచవాన్ అన్నారు.

అయితే, కేవలం బడ్జెట్ ప్రతిపాదనల ద్వారానే దేశంలో సోషలిజం నిర్మించలేమని ఆయన అన్నారు. లక్ష్య సాధనకోసం ప్రభుత్వం తలపెట్టిన అనేక చర్యలలో బడ్జెట్ ఒకటి అని శ్రీ చవాన్ అన్నారు.

శ్రీ గోరే విమర్శ

అంతకుముందు బడ్జెట్‌పై జరిగిన చర్చలో పాల్గొంటూ పి. ఎస్. పి. నాయకుడు శ్రీ ఎస్. జి. గోరే "దేశం సోషలిస్టు పరివర్తన దశలో ప్రవేశించేందుకు ధైర్యంగా ఫలానా చర్యలు కృషి జరగాలని సూచించడంలో ఈ ఏడాది బడ్జెట్ విఫలమైనదని" తీవ్రంగా విమర్శించారు.

ఈ బడ్జెట్ భిన్నంగా కన్పించడానికి కొంత ప్రయత్నం జరిగిందికాని, ఇంతకుముందు ప్రవేశపెట్టిన బడ్జెట్లకు దీనికి విశేషమాత్రం తేడాలేదని శ్రీ గోరే అన్నారు.

మురార్జీ ప్రస్తావన

పార్టీ అభ్యుదయకరమైన విధానాలను అమలుపరచడంలో శ్రీ మురార్జీదేశాయ్ అడ్డుగా నిలచినట్టుగా ఇంతవరకు కాంగ్రెసు ఆయనపై చాలా ప్రచారం చేసింది. శ్రీ గోరే గుర్తుచేశారు. కాని మురార్జీకి కూడా అవకాశం దొరకివున్నట్టయితే ఆయన ఈ మాత్రం బడ్జెట్‌ను ప్రవేశపెట్టగలరని శ్రీ గోరే అన్నారు.

లోకసభ మధ్యంతరం ఎన్నికల సందర్భంగా ప్రజలలో ఆశలు రెట్టగొట్టారు. కాని ఇప్పుడా ఆశలు అడియాసలు అవుతున్నాయని శ్రీ గోరే అన్నారు.

"సస్య విప్లవం" అని ప్రభుత్వం అంటున్నదిగాని, నిజానికి అది "రెడ్ రివల్యూషన్"గా మారవచ్చునని శ్రీ గోరే అన్నారు. ఇటీవలి కాలంలో గ్రామసీమలలో పెరిగిపోతున్న తీవ్రమైన ఆర్థిక వ్యత్యాసాలను అదుపుచేయడానికి చవాన్ చేసిన పనేమిటో చెబుతారాలని శ్రీ గోరే ప్రశ్నించారు.

"పులక్కుల పార్టీ"

కొత్త కాంగ్రెస్ "పులక్కుల" (రదికస్థులు) పార్టీ అని శ్రీ గోరే నామకరణం చేశారు. అందువల్లనే ఈ పార్టీ ప్రభుత్వం పెద్ద పెద్ద భూస్వాముల పై నమ్మలు పెట్టలేక పోతున్నదని ఆయన విమర్శించారు.

అమెరికన్ నాయక దళాలపై ఇచ్చిన 27 వేల లక్షల డాలర్ల మేరకు పెంచాలన్న ప్రతిపాదనను సెనెట్ ప్రభుత్వం అభ్యంతరాలను త్రోసివేస్తూ సెనెట్ ఆమోదించినట్టు వాషింగ్టన్ వార్త.

అయిదేండ్ల తర్వాత ఆస్సాం క్రూడ్ ఉత్పత్తి తగ్గుదల

లోకసభలో మంత్రి ప్రకటన

న్యూఢిల్లీ, జూన్ 14— ఆస్సాంలో ముడి పెట్రోల్ (క్రూడ్) ఉత్పత్తి అయిదేండ్ల తరువాత తగ్గిపోనున్నదని కేంద్ర పెట్రోలియం రసాయనాల శాఖ సహాయ మంత్రి శ్రీ నేపీ నేడు లోకసభలో చెప్పారు.

దీని ఫలితంగా ఆస్సాం గనుల నుంచి బయటి దేశాలు క్రూడ్ కొనుగోలుకు సర్దుబాటు తగ్గిపోగలదని మంత్రి అన్నారు.

"ఇక ఉభయ పార్టీల విలీనీకరణ తథ్యం"

పి. ఎస్. పి. నిర్ణయం గురించి ఎస్.ఎస్.పి. నాయకుని ప్రకటన

న్యూఢిల్లీ, జూన్ 14— ఎస్. ఎస్. పి., పి. ఎస్. పి. ల విలీనీకరణ ఇక తథ్యమని సంయుక్త సోషలిస్టు పార్టీ - ప్రధాన కార్యదర్శి శ్రీ ఫెర్నాండెజ్ నేడు చెప్పారు.

ఉభయ పార్టీల విలీనీకరణను రుచ పడుతూ పి. ఎస్. పి. కార్యవర్గం తీసుకొన్న నిర్ణయంపై వ్యాఖ్యానిస్తూ ఆయన పై విధంగా చెప్పారు.

ఉభయ పార్టీలకు చెందిన అసంఖ్యాక కార్యకర్తలు విలీనీకరణను వాంఛిస్తున్నారని శ్రీ ఫెర్నాండెజ్ చెప్పారు.

శ్రీ సిద్ధార్థశంకర్ రే కౌలాలంపూర్ రాక

కౌలాలంపూర్, జూన్ 14— బంగ్లాదేశ్ శరణార్థుల రాకవల్ల ఇండియాలో నెర్పడిన పరిస్థితి వివరించే విషయం ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి ప్రత్యేక దూతగా భారత విద్యా మంత్రి శ్రీ సిద్ధార్థ శంకర్ రే గత రాత్రి ఇక్కడకు చేరుకున్నారు.

శరణార్థుల సమస్య గురించి, తూర్పు బెంగాల్ పరిస్థితికి రాజకీయ పరిష్కారం అవశ్యకత గురించి మలేసియా ప్రధాని టుంకు అబ్దుల్ రజాక్‌కు వివరించగలనని ఆయన పత్రికా విలేకరులకు చెప్పారు.

శ్రీ సిద్ధార్థశంకర్ రేకు విమానాశ్రయంవద్ద మలేసియా విద్యామంత్రి శ్రీ డాటు హుస్సేన్ ప్రభృతులు స్వాగతం చెప్పారు.

బిర్లా భవనం సమస్యపై మంత్రి శ్రీ గుజ్రాల్ వివరణ

న్యూఢిల్లీ, జూన్ 14— బిర్లా భవనాన్ని గాంధిజీ స్మారక భవనంగా మార్చడానికిగాను ఆ భవనాన్ని స్వాధీనం చేసుకొనేందుకు చెల్లింపవలసిన ఇష్ట పరిహారం సమస్యపై బిర్లా సంస్థలతో సంప్రతింపులు ఏమీ జరగలేదని గృహ నిర్మాణాల శాఖ సహ మంత్రి శ్రీ ఐ. కె. గుజ్రాల్ నేడు లోకసభలో ప్రకటించారు.

ఆయన పరిశీలనలోనికి సహాయంగా ఎగువపతి కార్పొరేషన్‌ను ఏర్పాటు చేసేందుకు ఉద్దేశించిన ఒక పథకాన్ని తమిళనాడు ప్రభుత్వం పరిశీలిస్తున్నదని వార్త.

"బంగ్లాదేశ్ హత్యాకాండలో అగ్రరాజ్యాలకు భాగం"

ప్రధాని శ్రీ తాజుద్దీన్ అహ్మద్ విమర్శ

ముజిబ్‌నగర్ (బంగ్లాదేశ్), జూన్ 13—

బంగ్లాదేశ్‌లో నేడు జరుగుతున్న దారుణ హత్యాకాండలో అగ్రరాజ్యాలకు "పెద్దభాగం" వుందని బంగ్లాదేశ్ ప్రధాని శ్రీ తాజుద్దీన్ అహ్మద్ నేడు విమర్శించారు.

నేటి రాత్రి స్వాధీన బంగ్లా బేతార్ కేంద్రంనుంచి దేశ ప్రజల నుద్దేశించి చేసిన ప్రసంగంలో శ్రీ అహ్మద్ ఈ ఆరోపణ చేశారు.

తాముచేస్తున్న సహాయం ఉపయోగిస్తున్న పద్ధతితో సంబంధంలేకుండా ఆయుధాలు, ఆర్థిక సహాయం చేయడం ద్వారా పాకిస్థాన్‌లో నియంతృత్వం తలెత్తడానికి, పెట్టుబడిదారీ నిరంకుశ వైనికపాలన ఏర్పాటుకు అగ్రరాజ్యాలు తోడ్పడాయని శ్రీ అహ్మద్ తెలియజేశారు.

అయితే, ఆయన అగ్రరాజ్యాల పేరులను పేర్కొనలేదు.

పాకిస్థాన్‌కు అపరిమితం చేసిన ఆర్థిక, సైనిక సహాయంవల్లనే బంగ్లాదేశ్‌లో ఈ హత్యాకాండ పాల్పడ్డానని అమెరికన్లు ఇప్పుడు గుర్తిస్తున్నారని శ్రీ అహ్మద్ అన్నారు.

ఇండియా సహాయానికి కృతజ్ఞతలు

పాకిస్థాన్ సైనికులు సమరం ప్రకారం సామూహిక హత్యాకాండ జరపడంతో బంగ్లాదేశ్ నుంచి వచ్చిన లక్షలాది శరణార్థులకు ఆశ్రయం ఇచ్చినందుకు శ్రీమతి ఇందిరా గాంధికి తమ కృతజ్ఞతలు తెలియజేశారు.

సమితి కార్యదర్శి శ్రీ ఉథాంట్ విజ్ఞప్తి చేసిన తరువాత కూడా బంగ్లాదేశ్‌లోని పరిస్థితుల తీవ్రతకు అనుగుణంగా సహాయం లభించనందుకు ఆయన విచారం వెలిబుచ్చారు.

స్వగృహాలకు తిరిగి రావడానికి శరణార్థులందరు ఆసక్తితోవున్నారని, విముక్తి దళాలతో చేరడంద్వారానే స్వదేశానికి తిరిగి వెళ్ళగలమని వారికి తెలుసునని, అందువల్లనే వారు ఎక్కువగా విముక్తి దళాలలో చేరడానికి ప్రయత్నిస్తున్నారని ప్రధాని చెప్పారు.

స్వదేశంలోకి తిరిగివచ్చిన తరువాత వారి ఇళ్ళు, భూమి, ఇతర ఆస్తి అన్నిటినీ తిరిగి పొందగలుగుతుందని ఆయన వాగ్దానం చేశారు.

మత ఉన్మాదాన్ని రెచ్చగొట్టడానికి ఆర్థిక దోపిడీ చేసే ప్రయత్నాలను గురించి హెచ్చరించి, విముక్తి ఉద్యమాన్ని బలహీనపరచడం బంగ్లాదేశ్‌లో జరిగిన హత్యాకాండకు దారితీసిందని ప్రధాని శ్రీ అహ్మద్ అన్నారు. అయితే, ఆయన పేర్లు నాగవన్నారు.

సరిహద్దు గ్రామాలలో విధ్వంసకాండ అమలు

కోల్‌కతా (బీహార్), జూన్ 13— నేడు పాకిస్థాన్ సైనికులు ఎడమ కిరణ్‌పుర్ దూరం లోపలవున్న గ్రామాలన్నిటిని ధ్వంసం చేయడం పారిస్థార్ ప్రదేశం, ప్రారంభించినట్టు సరిహద్దు వార్తాలద్వారా తెలుస్తున్నది.

సుమారు 250 గ్రామాలలో ఈ ధ్వంసం జరిగినట్టు తెలుస్తున్నది.

జిల్లా కలెక్టర్ల సమావేశం

వచ్చేనెల 9 వ తేదీన హైదరాబాద్‌లో

హైదరాబాద్, జూన్ 14— రాష్ట్రాన్ని ఎదుర్కొంటున్న వివిధ సమస్యలను, ముఖ్యంగా అభివృద్ధికి సంబంధించిన సమస్యలను చర్చించడానికి జిల్లా కలెక్టర్లు వచ్చే నెల తొమ్మిదవ తేదీన ఇక్కడ సమావేశమవుతారు.

ఈ విషయాన్ని రాష్ట్ర మంత్రివర్గ సమావేశం ముగిసిన అనంతరం ప్రభుత్వం ప్రతినిధి ఒకరు ప్రకటించారు.

శ్రీ రాజ్‌బహదూర్ కొత్త కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ చీఫ్ విప్

న్యూఢిల్లీ, జూన్ 14— కొత్త కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ చీఫ్‌విప్‌గా పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి శ్రీ రాజ్‌బహదూర్‌ను పార్టీ నాయకురాలు శ్రీమతి ఇందిరా గాంధి నేడు నామినేటు చేశారు.

లోకసభలో డిప్యూటీ చీఫ్ విప్‌లుగా శ్రీయుతులు కేదార్ నాథ్‌సింగ్, శంకరానంద్‌లు వ్యవహరిస్తారు.

రాజ్యసభలో డిప్యూటీ చీఫ్ విప్‌గా పార్లమెంటరీ వ్యవహారాల స్టేట్ మంత్రి శ్రీ ఓడు మెహతా వ్యవహరిస్తారు.

కేరళలో మూడవ విమానాశ్రయాన్ని కరిపూర్ వద్ద నెలకొల్పడానికి అవసరాన్ని కేంద్రానికి నివేదించడానికి కేరళ ప్రభుత్వం నిశ్చయించినట్టు తిరువనంతపురం వార్త.

'ప్రైవేటు వైద్య కళాశాలలను ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలి'

విరాళాల వసూళ్ల సమస్యపై లోకసభలో విజ్ఞప్తి

న్యూఢిల్లీ, జూన్ 14—

విపరీతంగా విరాళాల రూపంలో విద్యార్థుల నుంచి ఫీజులు వసూలు చేస్తున్న ప్రయివేట్ వైద్య కళాశాలలను ప్రభుత్వం స్వాధీనపరచుకోవాలని నేడు లోకసభలో అనేకమంది సభ్యులు కోరారు.

ఇలాంటి కళాశాలను రద్దుచేస్తే ప్రభుత్వాలు గాని లేదా కేంద్ర ప్రభుత్వంగాని స్వాధీనపరచుకొనే ప్రతిపాదనలోని ఆర్థిక నాడీ భారాలను గురించి ప్రభుత్వం పరిశీలిస్తున్నదని, అలాగే విరాళాల రూపంలో వెయ్యవలసిన ఫీజులు వసూలుచేయడాన్ని నిరికరించినట్టయితే అట్టి కళాశాలలకు ఆర్థిక సహాయం నిలుపుదల చేయాలని ఆలోచిస్తున్నామని ఆరోగ్య శాఖ సహాయ మంత్రి శ్రీ భోలాపాస్వాన్ చెప్పారు.

బ్రహ్మపూర్ మెడికల్ కాలేజీలో ప్రవేశానికి విద్యార్థికి రు. 5,000 నుంచి రు. 10,000 వరకు వసూలు చేస్తున్నారని సభ్యులు ఫిర్యాదు చేశారు.

మైసూర్‌లోని కొన్ని కళాశాలలో రు. 25 వేలు కూడా వసూలుచేస్తున్నారని కొందరు చెప్పడంతో ఆయన పై విధంగా చెప్పారు.

బ్యాలెట్ పత్రాలగురించిన ఆరోపణలపై దర్యాప్తు

కేంద్ర న్యాయశాఖ మంత్రికి శ్రీ మథోక్ లేఖ

న్యూఢిల్లీ, జూన్ 14—

లోకసభ ఎన్నికలలో కంటికి కనిపించని రీతిగా అధికార కాంగ్రెస్ చిహ్నం ముద్రలతో బ్యాలెట్ పత్రాలు రసాయనికంగా తయారుచేయబడినట్టు వచ్చిన ఆరోపణలపై దర్యాప్తు జరిపించాలని జనసంఘ్ నాయకులు శ్రీ బలరాజ్ మధోక్ కేంద్ర న్యాయశాఖ మంత్రిని కోరారు.

సక్రమంగా వున్న బ్యాలెట్ పత్రాలు ఎక్కువ సంఖ్యలో మిగిలి వున్నందున ఈ ఆరోపణలలోని విశ్వసనీయతను గురించి దర్యాప్తు అవసరమని ఆయన అన్నారు.

ఈ ఆరోపణలను విచిత్రమైన వ్యాఖ్యలుగా కొట్టి పారవేయడానికి వీలులేదని ఆయన న్యాయ శాఖ మంత్రి శ్రీ గోఖలేకు వ్రాసిన లేఖలో పేర్కొన్నారు.

గత వారం తాను చండీఘర్ వెళ్ళినపుడు ఒక గోడౌన్‌లో దొరికిన మిగులు బ్యాలెట్ పత్రాలకు సంబంధించిన దర్యాప్తు వివరాలు తెలిసినవని, ఈ సమాచారంపల్ల, ఈ విషయంలో తనకు వున్న అనుమానాలు అధికమయినాయని ఆయన అన్నారు.

అదనపు బ్యాలెట్ పత్రాలతోపాటు చిత్తు కాగితాల గోడౌన్‌నుంచి మూడు బ్యాగ్స్‌లో కాగితం ప్యాక్టరీకి పంపబడినవని, మొదటి బ్యాగన్ మార్చి నెలలోనే పంపారని, అందువల్ల మొత్తం బ్యాలెట్ పత్రాల సంఖ్య నిర్ణయించడం తెలియడంలేదని ఆయన అన్నారు.

మిగిలిన రెండు బ్యాగ్స్ దారిలో వుండగా వెనక్కకు తెప్పించారని, బిల్స్ అసెంబ్లీ పరిశీలకుల సమక్షంలో లెక్కించారని, వీటిలో 20 బిల్స్ కనబడడం లేదని, కండీషర్‌లో వేసిన సీల్సు వగుంగొట్టబడి వున్నాయని, కొన్నిటిపై కొత్త సీల్స్ కనబడుతున్నవని శ్రీ మధోక్ అన్నారు.

ఈ బ్యాగన్స్‌లో అదృశ్యమైన 20 బిల్స్‌తోపాటు 260 బిల్స్ వున్నాయని, వీటిలో అడ్డు నియోజకవర్గాలకు చెందిన 354 బ్యాలెట్స్ వున్నాయని ఆయనచెప్పారు. వీటిలో చింపివేయబడినవి, కొట్టివేయబడినవి వున్నాయని, వీటి మొత్తం బరువు ఎనిమిది క్వింటాల్స్ 13 కి.గ్రా.లు వున్నదని ఆయన చెప్పారు.

సేలంలోని ప్రభుత్వ అనుమతి పత్రం ప్రాంతీయ కుటుంబ నియంత్రణ ప్రాన్ని ఏర్పాటు చేస్తున్నట్టు వార్త.

మగువగా మారిన నపుంసకుడు

వారణాసి డాక్టర్ అద్భుత శస్త్రచికిత్స ఫలితం

వారణాసి, జూన్ 14— ఇక్కడ హిందూ విశ్వవిద్యాలయ ఆసుపత్రిలో మొదటి ఒక డాక్టరు ఆపరేషన్ చేసి నపుంసకుడిని స్త్రీగా మార్చివేశాడు.

ఆపరేషన్ చేసిన తరువాత ఆ నపుంసకుని పేరు కూడా శ్యామాదేవిగా మారింది. అంతకు ముందు అతని పేరు కోత. ఎవరి ఇండ్లోనో పనిచేస్తూ వుండేది.

పొత్తి కడుపులో నొప్పితో బాధ పడుతూ వుండేది. మాయా పురుష జననావయవం వుండేది.

డాక్టరు గుప్త ఆపరేషన్ చేయగా శ్రీ జననావయం చాలా చిన్నదిగా వుంది. దానిని ప్లాస్టిక్ సర్జరీతో పెద్దది చేయగలిగారు.

శ్యామాదేవి ఇప్పుడు ఆసుపత్రిలో కోలుకొంటున్నది.

విశాఖ జైలులో ఖైదీల పదర్శన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, జూన్ 14— తమ ఇబ్బందుల గురించి వెంటనే విచారణ జరిపించాలని కోరుతూ విన్న వినాల సెంట్రల్ జైలులోని 800 మంది ఖైదీలు ప్రదర్శన జరిపారు.

జైల్ సూపరింటెండెంట్ ఆఫీసుముందు ప్రదర్శన జరిపారు.

పరిస్థితి అదుపులోనే వున్నది.

అక్కినేని నాగేశ్వరరావు కళాశాల, గుడివాడ.

పునఃప్రారంభం : 25-6-1971

బోధించబడే కోర్సులు : బి. ఎ., బి. యస్‌సి., బి. కాం.

దరఖాస్తు ఫారము మరియు ప్రాస్పెక్టసుకు రు. 2/-లు చెల్లించి పొందవచ్చును. పోస్టుద్వారా కోరువారు స్వంత చిరునామాతోటి, స్టాంపు అంటించిన కవరు పంపాలి.

డా॥ వై. వెంకటేశ్వరరావు, ప్రిన్సిపాల్.

భద్రాచలంలో బడ్డరు బాలికల ఆత్మహత్య

భద్రాచలం, జూన్ 13— స్థానిక బాలికల హైస్కూల్‌కు చెందిన ఇద్దరు బాలికలు ఎండ్రిన్ తినకాని మరణించారు.

వారిద్దరు ఎనిమిదవ తరగతి పరీక్షలో ఉత్తీర్ణులు కాలేదు. ఆత్మహత్య అని దాన్నిస్తున్నారు.

ఒకటే సబ్బు-లాభాలు మూడు

నికో క్రిమినాశక సబ్బు

చర్మ సంరక్షణలో

సబ్బు లన్నిటిలో

నాటి లేని మేటి

1 నికో చర్మ క్రిములను సంహరిస్తుంది 2 నికో చెడు వాసనలను అరికట్టుతుంది 3 నికో చర్మమును శుభ్రపరచి సంరక్షిస్తుంది

చర్మమును ఆరోగ్యవంతంగా ఉంచుకొనుటకు, నికో సబ్బుతో ప్రతి రోజూ స్నానం చెయ్యండి. దాని యాంటి సెప్టిక్ గుణం గల సురుగు చర్మ క్రిములను సంహరిస్తుంది. నికో యొక్క ఔషధ గుణాలు చర్మంనుండి చెమట వాసనలను హరిస్తాయి. మీ చర్మ ఆరోగ్యం దినదినాభివృద్ధి చెందుతుంది.

నికోలో ఉన్న శక్తివంతమైన క్రిమినాశక పదార్థం చర్మ వ్యాధులను నిరోధించి, మీ చర్మమును తేటో వంతంగా, చైతన్యవంతంగా నిత్యనూతనంగా ఉంచుతుంది. చెమట పొక్కులు, మొటిమల నరికట్టి నికో మీ చర్మమును రక్షిస్తుంది. నికోతో ప్రతిరోజూ తల దువ్వుకుంటే, చుండు రాకుండా కాపాడుతుంది.

మీ చర్మపు ఆరోగ్యమును, అందమును రక్షించుకొనుటకు, మూడు విధముల లాభదాయకమైన నికో వాడటం నేడే ప్రారంభించండి.

TRIPLE ACTION

NEKO

The Original Germicidal Soap

PARKE-DAVIS



JAISONS 72 Tel

"అధికారంపట్ల నాకు మోజు లేదు"

ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి ప్రకటన

హైదరాబాద్, జూన్ 13—

ప్రత్యేక తెలంగాణా ఏర్పాటు చేయడంవల్ల మెజారిటీలో వున్న పేద, దళితవర్గాల ఆర్థిక సమస్యలు పరిష్కార మౌతాయేమో తీవ్రంగా ఆలోచించమని ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి నేడు ప్రత్యేక తెలంగాణా వాదులను కోరారు.

ఇక్కడకు సుమారు 80 కిలో మీటర్ల దూరంలో వున్న సదాశివపేటవద్ద నేటి సాయంత్రం జరిగిన బహిరంగసభలో మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఈ విజ్ఞప్తిచేశారు.

ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటుచేయడంవల్ల ఉద్యోగాలు ఎక్కువై నేరక్రమాలు ఎక్కువ వస్తే, ఆర్థికాభివృద్ధికి తోడ్పడితే, తాను అందుకు అడ్డుగా నిలవనని శ్రీ బ్రహ్మానంద రెడ్డి చెప్పారు. కాని, చిన్న రాష్ట్రంలో ఇవి నిజమౌతాయని తనకు తెలుసునని ఆయన అన్నారు.

ప్రస్తుతానంపాటు ముఖ్యమంత్రిగా తాను వున్నందున, అధికారంవల్ల తనకు మోజు లేదని, రాష్ట్ర ముఖ్యమంత్రిగా తాను వున్న కాలంలో తెలంగాణా ఎంతో అభివృద్ధి చెందిందని శ్రీ బ్రహ్మానందరెడ్డి అన్నారు.

బ్రహ్మపుత్రకు వరద

షిల్లాంగ్, జూన్ 13— బ్రహ్మపుత్రనది నీటి మట్టం పెరుగుతున్నది.

దిబ్రుగర్ నది ప్రమాద స్థాయికంటె అయిదు అంగుళాలు హెచ్చుగ నది నీటి మట్టం వుంది.

విమానాల ద్వారా ఖనిజాల సర్వే కార్యక్రమం

దేశానికి లాభదాయకమని కేంద్ర మంత్రి వివరణ

న్యూఢిల్లీ, జూన్ 13— బెంగుళూరులో కొత్తగా ప్రారంభించే విమానాలద్వారా ఖనిజాల సర్వే కార్యక్రమంవల్ల దేశానికి తగినంతగా లాభం చేకూరుతుందని విశ్వసిస్తున్నట్టు కేంద్ర ఉక్కు, గనులశాఖ మంత్రి శ్రీ ఎస్. మోహన్ కుమార మంగళం నేడు చెప్పారు. కొత్తగా వాన్ ఫెర్రస్ ఖనిజాల నిధులను కనుగొనడంలోను, అభివృద్ధి పరచడంలోను ఈ సర్వే ఉపయోగపడుతుందని భావిస్తున్నట్టు ఆయన చెప్పారు.

బెంగుళూరులో నేడు జరిగిన ప్రారంభోత్సవం సందర్భంగా పంపించిన సందేశంలో స్వాతంత్ర్యం వచ్చిన తరువాత దేశంలో భూగర్భ సర్వే కార్యక్రమం విస్తరించిందని, ఇటీవలి కాలంలో ముఖ్యమైన పరిశీలనలు జరపడం, కొత్తవాటిని కనుగొనడం జరిగిందని మంత్రి వివరించారు.

వివిధ ఖనిజాలు, ప్రత్యేకించి నాన్ ఫెర్రస్ ఖనిజాల అవసరాలను తీర్చడానికి ప్రయత్నాలను ద్విగుణీకృతంచేయాలని శ్రీ కుమార మంగళం తమ సందేశంలో తెలియజేశారు.

ప్రాన్సు సహకారంతో ప్రస్తుత సర్వే నిర్వహించడం జరుగుతుందని మంత్రి చెప్పారు.

తాకీవద్దవున్న బంగ్లాదేశ్ శిబిరంలోని శరణార్థులకు ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటి ఆధ్వర్యాన బియ్యాన్ని సప్లయిచేస్తున్న దృశ్యం

విజయవాడ, పెడనలలో అగ్నిప్రమాదాలు

50 వేల రూపాయల ఆస్తి నష్టం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

విజయవాడ, జూన్ 13— కృష్ణలంకకు చెందిన త్రయివరపు పేట. నేటిరాత్రి సుమారు 11 గంటలకు అగ్నిప్రమాదం జరిగింది. దాదాపు పెద్దహారిసిరస్మీపటలం అయ్యాయి. 25 కుటుంబాలవారు నిర్వాసితులయ్యారు.

సుమారు 25 వేల రూపాయల ఆస్తినష్టమైనదని అంచనా వేస్తున్నారు.

ఫైర్ ఇంజన్లు ఆలస్యంగా చేరడంతో పాటు, నీరు అభ్యంకాకపోవడంవల్ల మంటలను వెంటనే ఆదుపులోకి తేలేకపోయారు. ఇంజనుకూడా పనిచేయలేదని తెలుస్తున్నది.

పోలీసు సబ్‌ఇన్‌స్పెక్టర్ శ్రీ పి. వి. రంగారావు తమ సిబ్బందితో వచ్చి అక్కడి వారి ఆస్తిపాస్తులను కాపాడాడు.

పెడనలో

పెడన, జూన్ 13— ఇక్కడకు అయిదు మైళ్ళ దూరంలో వున్న పెడనలో నేటి తెల్లవారుఝామున జరిగిన అగ్నిప్రమాదంలో రెండు పూరిళ్ళు పూర్తిగా దగ్ధమయ్యాయి. 18 వేల రూపాయల విలువగల ఆస్తి నష్టమైనట్లు అంటుందని అంచనా వేస్తున్నారు.

నిన్న రాత్రి కూడా పెడనలో ఒక ఇల్లు పరశురామప్రీతి అయింది.

సుమారు వేల రూపాయల ఆస్తినష్టమైనట్లు వుంటుందని భావిస్తున్నారు. పెళ్ళిసందర్భంగా ప్రేల్చిన మందుగుండు సామానువల్ల నేటి అగ్నిప్రమాదం జరిగిందని తెలుస్తున్నది.

ఇక్కడకు సుమారు పదిమైళ్ళ దూరంలో వున్న మచిలీపట్నం గ్రామంలో నిన్న రాత్రి జరిగిన అగ్నిప్రమాదంలో ఒక ఇల్లు పూర్తిగా దగ్ధమైంది. సుమారు 30 వేల రూపాయల ఆస్తినష్టమైనట్లు వుంటుందని అంచనా వేస్తున్నారు.

బంగ్లాదేశ్ శరణార్థులు

పునరావాసానికి ఒరిస్సా విముఖత

భువనేశ్వర్, జూన్ 13— ప్రస్తుత పరిస్థితిలో బంగ్లాదేశ్ శరణార్థులను మయూర్‌భంజ్ జిల్లాకు పంపడంవలన అక్కడ పరిస్థితి విషమించవచ్చునని ఒరిస్సా ప్రభుత్వం కేంద్రానికి తెలియచేసింది.

మయూర్‌భంజ్ జిల్లా పశ్చిమ బెంగాల్ సరిహద్దులో వుంది. అక్కడ నక్సలైట్ దర్శనాలు పెడుగుతున్నాయి.

ఆ జిల్లాలో బంగ్లాదేశ్ శరణార్థులను వుంచడానికి ఒరిస్సా ప్రభుత్వ విముఖతను ప్రదర్శించింది.

శరణార్థులకు రష్యా సహాయం

నౌకలో బియ్యం రవాణా

న్యూఢిల్లీ, జూన్ 13— బంగ్లాదేశ్ శరణార్థులకు బియ్యాన్ని తీసుకొని సోవియెట్ నౌక వ్లాడివాస్తోక్ నుంచి కలకత్తా బయలుదేరింది.

బంగ్లాదేశ్ శరణార్థులకు 50 వేల టన్నుల బియ్యాన్ని రష్యా విరాళంగా ప్రకటించింది. మరొక నౌక త్వరలో రష్యా నుంచి బియ్యాన్ని తీసుకురాగలదు.

బంగ్లా కాంగ్రెసులో చీలిక

తమ ప్రభుత్వానికి ప్రమాదం లేదని శ్రీ నహార్ వ్యాఖ్య

డార్జిలింగ్, 13— వచ్చే 28 వ తేదీ నుంచి ప్రారంభమయ్యే శాసనసభ బడ్జెటు సమావేశంలో వచ్చిన బెంగాల్ మంత్రి వర్గానికి ప్రమాదం వుందనని ఉప ముఖ్యమంత్రి శ్రీ పి. జయ్‌సింగ్ నహార్ అన్నారు.

బంగ్లా కాంగ్రెసులో చీలికతో శ్రీ సుశీల్ ధారాతో సహా ముగ్గురు శాసనసభ్యులు ప్రభుత్వానికి వ్యతిరేకంగా వున్నారని వార్తలపై ఉపముఖ్యమంత్రి వ్యాఖ్యానిస్తూ పశ్చిమ బెంగాల్‌లో ప్రజాస్వామ్య మిశ్రమ ప్రభుత్వం కొనసాగగలదని అన్నారు.

అయినప్పటికి తాను పరిస్థితిని జాగ్రత్తగా పరిశీలిస్తున్నామని అన్నారు.

సంగారెడ్డిలో హరిజన సంక్షేమ కార్యక్రమం

వివిధ పథకాలకు రాష్ట్ర ప్రభుత్వం బ్యాంకుల సహాయం

మెదక్, జూన్ 13 — దేశాభివృద్ధికి గాను దేశ పరిస్థితులను అర్థంచేసుకొని ఆర్థికాభివృద్ధికి కృషిచేయవలసిన అవసరం ఎంతైనా ఉన్నదని ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి అన్నారు.

ఇక్కడకు సమీపంలోని సంగారెడ్డిలో జరిగిన బియ్యం నియంత్రణ వార్డును ప్రారంభిస్తూ ఆయన పేర్కొన్నారు.

రాష్ట్ర మంత్రి శ్రీ రాజనరసింహ ప్రసంగిస్తూ, మనం అభివృద్ధికి ఎంత కృషిచేస్తున్నా జనాభా పెరుగుదల అడ్డంకుగా వున్నదని, అందువల్ల పెరుగుదలను అరికట్టవలసి వుంటుందని అన్నారు.

ఏ ప్రాంతమైనా ఆర్థిక స్థోమతను కృషి చేయవలసివుంటుందన్నారు.

ఈ సందర్భంగా మెదక్ జిల్లాలో వి 850 మంది హరిజనులకు ఎలక్ట్రిక్ మోటార్లు కొనుక్కొనడానికి ఋణాలు ఇచ్చారు.

రాష్ట్ర ప్రభుత్వం ఒక్కొక్కరికి 750 రూపాయలు ఇవ్వగా జాతీయం చేసిన బ్యాంకులు 1620 రూపాయలు అప్పు యిచ్చినాయి.

రాష్ట్ర ప్రభుత్వం లక్ష 50 వేలు హరిజనులను కేటాయించింది. 150 మంది హరిజనులకు పాడిగేదెల కొనుగోలు పథకాన్ని రూపొందించింది. అందుకు ప్రతిహరిజనునికి 150, 850 రూపాయలను బ్యాంకులు అప్పు యిచ్చాయి

శ్రీ మధోక్‌పై పరువునష్టం దావా

న్యూఢిల్లీ, జూన్ 13— కడపటి సమాచారం ప్రకారం ఎన్నికలలో తన మీటింగ్‌ను కవ్వింపుచర్యగా మారిందని ఆరోపణలు చేస్తూ ప్రజాస్వామ్యం అపహాస్యం చెయ్యబడుతున్నదనే ఆరోపణపై జనసంఘం నాయకులు శ్రీ బలరాజ్ మధోక్‌పై పరువునష్టం దావా వేశారు.

శ్రీ కశీధూషల్ తరఫున ఎన్నికలలో పని చేసిన కార్యకర్త శ్రీ వీరేంద్రవైస్ దావా వేశారు.

పంజాబ్ గవర్నర్ చర్య

కొత్త కాంగ్రెసు లెజిస్లేచర్ పార్టీ విమర్శ

చండీగఢ్, జూన్ 13 — పంజాబ్ గవర్నర్‌ను అక్కడ నుంచి తొలగించాలని పంజాబ్ కొత్త కాంగ్రెసు లెజిస్లేచర్ పార్టీ కోరింది.

అసెంబ్లీని రాజ్యాంగ విరుద్ధంగా రద్దుచేసిన నందున ఈ చర్య గైకొనాలని నేటి రాత్రి సమావేశమైన కాంగ్రెసు లెజిస్లేచర్ పార్టీ ఒక తీర్మానంలో కేంద్రాన్ని కోరింది.

రాష్ట్రపతికి పంజాబ్ గవర్నరు నివేదిక

చండీగఢ్, జూన్ 13— పంజాబ్ గవర్నరు నేటి రాత్రి రాష్ట్రపతికి పంజాబ్‌లో రాజకీయ పరిస్థితిపై నివేదికను పంపారు.

అసెంబ్లీని రద్దుచేయడానికి దారితీసిన పరిస్థితిని గవర్నరు రాష్ట్రపతి నివేదికలో వివరించినట్టు తెలియవచ్చింది.

సంజాబ్ గవర్నర్ తొందరపాటు

కొత్త కాంగ్రెసు వర్కింగ్ కమిటీ సభ్యుని విమర్శ

చండీగఢ్, జూన్. 13— పంజాబ్ అసెంబ్లీని గవర్నరు రద్దుచేయడాన్ని కొత్త కాంగ్రెసు వర్కింగ్ కమిటీ సభ్యుడు శ్రీ దర్బారాసింగ్ నేడు విమర్శించారు.

ప్రజాస్వామ్యయ ప్రభుత్వం ఏర్పాటును గురించి గవర్నరు ప్రతిపక్ష నాయకునితో చర్చించిన తరువాత శాసనసభను రద్దుచేసి వుండవలసిందని ఆయన అన్నారు.

గవర్నరు తొందరపాటుతో వ్యవహరించారని ఆయన అన్నారు.

ఐక్యసంఘటన నుంచి పి.ఎస్.పి. ఉపసంహరణ

కేరళ మంత్రివర్గం పతనానికి దారితీయవచ్చునని భయాందోళనలు

త్రివేంద్రం, జూన్ 13—

కేరళలో కమ్యూనిస్టు పార్టీ నాయకత్వాన వున్న ప్రభుత్వానికి పి. ఎస్. పి. మద్దతు ఉపసంహరించితే, ఆరాష్ట్రం మంత్రి వర్గం తీవ్ర సంక్షోభాన్ని ఎదుర్కొనవలసి వస్తుంది.

పి. ఎస్. పి. సభ్యులు మంత్రివర్గానికి మద్దతును ఉపసంహరిస్తే, మంత్రివర్గానికి అసెంబ్లీలో మెజారిటీ వుండదు.

138 మంది సభ్యులుగల అసెంబ్లీలో స్పీకర్‌ను మినహాయించితే ప్రభుత్వానికి అనుకూలంగా 66 మంది సభ్యులు, ప్రతిపక్షానికి 67 మంది సభ్యులు వుండగలరు.

అసెంబ్లీలో పార్టీల బలాబలాలు:

కమ్యూనిస్టు ఫ్రంట్: 36 (సి.పి.ఐ: 16, సిగ్: 11. ఆర్.ఎస్.పి. 6. పి.ఎస్.పి. 3).

మార్క్సిస్టులు: 32 ఎన్.ఎస్.పి. 6. కె.టి.పి. 2, కె."ఎస్.పి. 2 కేరళ కాంగ్రెసు: 14 పాత కాంగ్రెసు 4 బి.ఎస్.పి. 3, ఇండిపెండెంట్స్ 1, స్పీకర్ 1 మొత్తం 134.

కేరళ రాష్ట్ర శాసనసభ వచ్చే నెల రెండవ తేదీన సమావేశమవుతుంది. ఆసమావేశంలోనే బడ్జెటును ప్రవేశపెడతారు.

పి. ఎస్. పి. జాతీయ కార్యవర్గం నిర్ణయం పట్ల కేరళ పి. ఎస్. పి. ఆసంతృప్తిని వ్యక్తపరచింది.

మంత్రివర్గం పతనానికి తోడ్పడడమంటే ఎన్నికలలో చేసిన వాగ్దానాలను భంగపరచడమని కేరళ పి. ఎస్. పి. వర్గాలవారు అంటున్నారు.

పి. ఎస్. పి., ఎస్. ఎస్. పి. విలీనానికి సంబంధించిన ముసాయిదా ఒప్పందాన్ని పి. ఎస్. పి. కార్యవర్గం ఆమోదించడంతో బీహార్ మంత్రివర్గానికి ప్రజాసోషలిస్టువార్ మద్దతు ఉపసంహరించడం జరుగవచ్చు.

బీహార్ అసెంబ్లీలోని 12 మంది పి. ఎస్. పి. సభ్యులు బీహార్ మంత్రివర్గానికి తమ మద్దతును ఉపసంహరించుకొనడం జరగవచ్చు.

కేరళ పి.ఎస్.పి. మంత్రివ్యాఖ్య

త్రివేంద్రం, జూన్ 13— ప్రజా సోషలిస్టు పార్టీ జాతీయ కార్యవర్గం నిర్ణయంపై కేరళ మంత్రివర్గంలోని పి ఎస్.పి సభ్యుడు శ్రీ ఎస్. కె. బాలకృష్ణన్ వ్యాఖ్యానిస్తూ, కేరళ మంత్రివర్గానికి వెంటనే ప్రమాదం వుందని తాను భావించడంలేదని అన్నాడు.

ఐక్యసంఘటనల ప్రభుత్వాలనుంచి బయటికి రావాలని పి. ఎస్. పి. జాతీయ కార్యవర్గం నిర్ణయించింది.

రాష్ట్ర కార్యవర్గం తనను మంత్రివర్గం నుంచి బయటకు రావలసిందిగా కోరితే తాను మంత్రి పదవికి రాజీనామా ఇచ్చి బయటకు రాగలనని శ్రీ బాలకృష్ణన్ అన్నాడు.

కేరళలో అసెంబ్లీని రద్దుచేయవలసిన పరిస్థితి ఏర్పడదని తాను వ్యక్తిగతంగా భావిస్తున్నానని ఆయన అన్నారు.

పి.ఎస్.పి,ఎస్.ఎస్.పి. విలీనం

సంయుక్త సోషలిస్టు పార్టీ కార్యవర్గ సమావేశం

న్యూఢిల్లీ, జూన్ 13— పి. ఎస్. పి. ఎస్. ఎస్. పి. విలీనం ప్రతిపాదనను గురించి చర్చించడానికి సంయుక్త సోషలిస్టు జాతీయ కార్యవర్గం వచ్చే 18 వ తేదీన సమావేశం అవుతుంది.

ఈ సమావేశం రెండు రోజులపాటు జరుగుతుంది.

ఉత్కళ్ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ రాజీనామా

భువనేశ్వర్, జూన్ 13— ఉత్కళ్ విశ్వవిద్యాలయం వైస్‌ఛాన్సలర్ డాక్టర్ సదాశివ మిశ్రా రాజీనామా యిచ్చినట్టు తెలియవచ్చింది.

శ్రీ మిశ్రా తన రాజీనామాను ఒరిస్సా గవర్నరుకు పంపారు.

పశ్చిమ ఆసియాలో తిరిగి ఉద్రిక్తస్థితి

ఇజ్రాయెల్ టాంకర్‌పై కాల్పులు

హైఫా (ఇజ్రాయెల్) జూన్ 13—

ఎడెన్ సింధుశాఖలో ఇజ్రాయెల్ అద్దెకు తీసుకువచ్చిన పెట్రోల్ టాంకర్ నౌకపై కాల్పులు జరపడంతో పశ్చిమ ఆసియాలో తిరిగి ఉద్రిక్త పరిస్థితి ఏర్పడింది.

సూయజ్ కాల్వ ప్రాంతంలోకూడా తిరిగి కాల్పులు ప్రారంభమయ్యాయి.

అట్లాంటా పడవలనుంచి ఇజ్రాయెల్ పెట్రోల్ టాంకర్‌పై కాల్పులు జరిగాయి.

అంతర్జాతీయ జలాలలో తమ నౌకపై కాల్పులు జరగడానికి తీవ్రమైన విషయంగా పరిగణిస్తున్నామని ఇజ్రాయెల్ ప్రధాని ప్రకటించారు.

రష్యన్ రోదసీ యాత్రికుల దుడు

అంతరిక్షంనుంచి వేకారట

మాస్కో, జూన్ 13— సాల్యూట్‌లో భూమిచుట్టూ పరిభ్రమిస్తున్న ముగ్గురు రష్యన్ వ్యోమగాములు నేడు అంతరిక్షంనుంచి తమ దీటుహక్కును వినియోగించుకొన్నారు.

రష్యా సంస్థ సోవియట్ నేడు ఎన్నికలు జరిగాయి.

శరణార్థులకు మందుల సహాయం

బ్రిటన్, ఉభయ జర్మనీలనుంచి

కలకత్తా, జూన్ 13— బంగ్లాదేశ్ శరణార్థుల కోసం సహాయక వస్తువులు, మందులతోకూడిన అయిదు విమానాలు బ్రిటన్, ఉభయ జర్మనీలనుంచి నిన్న, నేడు ఇక్కడకు వచ్చాయి.

దుప్పట్లు, బెడ్‌రోలుసహా 11 వేల కిలో గ్రాముల బరువుగల సహాయక వస్తువులతో కూడిన తూర్పు జర్మని విమానం నేటి మధ్యాహ్నం ఇక్కడకు వచ్చింది.

ఎస్.ఎస్.పి.లో చీలిక

పార్టీ బలపడడానికి దోహదపడదని రాజ్‌నారాయణ్ వర్గం వ్యాఖ్య

లక్నో, జూన్ 13—

పార్టీలో చీలిక, పార్టీని మరింతగా పటిష్టం చేయడానికి దోహదకరమని యు. పి. సంయుక్త సోషలిస్టు పార్టీలోని రాజ్‌నారాయణ్ వర్గం అభిప్రాయపడింది.

ఈ వర్గం తాత్కాలిక సమావేశం నేడు ముగిసింది. పార్టీలో చీలికతో కార్యకర్తలు నిరుత్సాహపడరాదని, ఓర్పుని ప్రదర్శించాలని పలువురు విజ్ఞప్తిచేశారు.

పార్టీని విస్తరించడానికి కొత్త కాంగ్రెసు జిలాలలో కీలుబొమ్మలుగా యు. పి. పా అధ్యక్షుడు శ్రీ ఉగ్రసేన్, పార్టీ కార్యదర్శి శ్రీ జార్జి చెప్పారని శ్రీ మధులిమాయె వ్యవహరిస్తున్నారని పలువురు నేటి సమావేశంలో ప్రసంగిస్తూ ఆరోపించారు.

A. కొత్తపల్లి పంచాయితీ, తుని తాలూకా టెండరు నోటీసు

ఇందుమూలంగా తెలియజేయునది ఏమనగా A. కొత్తపల్లి పంచాయితీ ఏరియాలో దిగువన వనులు ది 31.12.71 లోగా పూర్తిచేయుటకు సీలువేసిన టెండర్లు జిల్లా పంచాయితీ కంట్రాక్టుదార్ల నుండిగాని, పంచాయితి రిజిష్టర్డ కంట్రాక్టుదార్లు నుండిగాని పెర్సెంటేజి పద్ధతిపై కోరబడుచున్నవి. పదరు టెండర్లు ది. 30.6.71 తేదీ సాయంత్రం గం 3.00లోగా సర్పంచ్‌గార్కి అందచేయవలసియున్నది. తదుపరి అందు టెండర్లు ఎతక మాత్రము అంగీకరింపబడవు. అదే రోజు గం. 3.30 విలకు హాజరైన టెండరు దార్ల సమక్షంలో వచ్చిన టెండరు తెరువబడును. ఇతర వివరములు సర్పంచిగార్ని అడిగి తెలుసుకొనవచ్చును. మరియు డిపాజిట్టు చెల్లించిన రశీదు జతపరచి టెండరుతో దాఖలు చేయవలయును.

క్ర. నెం.	పని వివరము	ఎస్టిమేటు	చెల్లింపవలసిన డరావతు
1.	A. కొత్తపల్లి గ్రామంలో అక్కిరెడ్డివారి పీఠి రోడ్డు పోయుట.	రు. 4,000/-	రు. 200/-
2.	సీతారామపురం గ్రామంలో మంచినీళ్ళ బోరు త్రవ్వుట.	రు. 2,600/-	రు. 130/-

ఏ కారణము లేకుండానే టెండరు రద్దుచేయు హక్కు సర్పంచ్‌గార్కి గలదు.

జి. గోపాలకృష్ణ,
సర్పంచ్, గ్రామ పంచాయితీ.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

ప్రజాపనుల శాఖ (రహదారులు మరియు భవనములు)

టెలిగ్రాం "సూపర్వేస్" టెలిఫోన్ నెం. 20326

చిట్ టెండరు నోటీసు

నెం. 12/71—72 తేదీ 11.6.71

సీలువేసిన టెండర్లు "లంప్‌సమ్" కంట్రాక్టు పద్ధతిపై గుంటూరు రహదారులు, భవనముల శాఖ, జాతీయ రహదారి వర్కిల్, సూపరింటెండింగు ఇంజనీరు వారిచే ఈ దిగువ నుదహరించిన పనులకు వాటిటెదురుగా సూచించిన ప్రకారము రిజిష్టరు అయిన కంట్రాక్టర్లనుండి తేది 22.7.71 మధ్యాహ్నము 3 గంటలకు గుంటూరులోని వారి ఆఫీసువద్ద తీసుకొనబడును.

టెండరు పెడ్యూలు కోరువారు తాము సివిలు పనులకు సరియగు తరగతిలో కంట్రాక్టరుగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వపు ప్రకటనల శాఖలో రిజిష్టరు అయినట్టు దాఖలా చూపవలెను. రంపెసీ కంట్రాక్టర్లు వారియొక్క పూర్వతను ఈ దిగువ పనులలో అనుభవమును ధృవపరచుచు సూపరింటెండింగు ఇంజనీరువారికి సంతృప్తికరమైన దాఖలా చూపవలెను.

వరుస నెం.	పని పేరు	పనికి సంబంధించిన జాతీయ రహదారి డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు	టెండరు పెడ్యూలు ఖరీదు అమ్మకపు పన్నులో సహా	ధరావతు సొమ్ము	పనిపూర్తి చేయు కాలము	టెండరు పెట్టుటకు అర్హత కలిగిన కంట్రాక్టరు తరగతి
1.	2.	3.	4.	5.	6.	7.
			రు. పై.	రు. పై.		
1.	పద్రాసు-కలకత్తా జాతీయ రహదారి నంబరు 5(మైలు 82/4) కి సుమా. 193 లోని వంతెన పునర్నిర్మాణము	ఒంగోలు	51.50	2700/-	6 నెలలు	మూడవ తరగతి మరియు పై తరగతులు
2.	పద్రాసు-కలకత్తా జాతీయ రహదారి నంబరు 5 మైలు 111/5)కి సుమా. 189 లోని వంతెన పునర్నిర్మాణము	ఒంగోలు	51.50	4 600/-	6 నెలలు	—డిటో—

పెండరు షెడ్యూలుపొరకు దరఖాస్తులు 6.7.71 తేదీ సాయంత్రం 5 గంటలలోగా సూపరింటెండింగు ఇంజనీరు జాతీయ రహదారి వర్కిల్ (రహదారులు, భవనములు) గుంటూరు-4 వారికి చేరవలెను. టెండరు షెడ్యూలు ఖరీదు నిర్ణీత కాలములో సూచించిన విధముగ, అయా పనులకు సంబంధించిన మూడవతరగతిలో పేర్కొనిన ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు (రహదారి, భవనములు) జాతీయ రహదారి డివిజనువారి పేరున "III Other Remittances" పద్దులో జమచేసిన చలానాద్వారా జతచేయవలెను. టెండరు షెడ్యూలు ఖరీదు ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు వారి కార్యాలయములోను లేదా పనులు ఇవ్వబడును.

టెండరు షెడ్యూలు పై పేర్కొనిన సూపరింటెండింగు ఇంజనీరువారి కార్యాలయములో తేది 12.7.71 నుండి 17.7.71 వరకు పనిదినాలలో పనిచేయు కాలములో పంపినచో, పోస్టుద్వారా షెడ్యూలు పంపబడును.

(సం) టి. శ్రీనివాసమొదలి,
సూపరింటెండింగు ఇంజనీరు,
జాతీయ రహదారి వర్కిలు,
గుంటూరు—4.

వాయిదాలపై ట్రాన్సిస్టరు

రెండు బ్యాండ్ (ఎఫ్ఎం మోడల్) 8 బాండ్, ఆల్ వరల్డ్ డబుల్ స్పీకర్, సైడ్ లాంప్‌తో అమర్చబడిన ట్రాన్సిస్టర్ రేడియోకు రు.10/-ల వాయిదాలపై ప్రతిగ్రామమునకు, పట్టణమునకు పంపబడును. ధర రు. 300/-

Allied Trading Agencies,
(38) P B 2123, DELHI-7.

వర్గీకృత ప్రకటనలు

ప్రకటన

రామకృష్ణ ఇండస్ట్రియల్ కాలేజి
ఒంగోలు
ఆంధ్రా మెట్రిక్
4.6.71 తేదీ నుండి క్లాసులు ప్రారంభం.
K.v. నరసింహారావు M.A.L.L.B.
ప్రిన్సిపాల్

పోలీసీ పోయినది.

లైఫ్ ఇన్సూరెన్సు కార్పొరేషన్ ఆఫ్ ఇండియా
హైదరాబాద్ డివిజన్ ఆఫీసు

వారిచే శ్రీ పేక్ కాలి భాయ్, జనరల్ మర్చంటు, వై. పి. స్ట్రీట్. కడపవారి జీవితముపై వారు చేసిన నెం. 12612269 రు గల పాలసీ పోయినదని తెలియవచ్చినది. ఈ ప్రకటన తేదీ నుండి ఒక మాసము రోజు మా కెలాంటి అభ్యంతరములు రాకున్నచో సరండర్ వాల్యూ చెల్లింపబడును.

హైదరాబాద్ 15-6-71 } (సం) ఎస్ ఎస్. శివన్ డివిజనల్ మేనేజరు.

పాలసీ పోయినది

లైఫ్ ఇన్సూరెన్సు కార్పొరేషన్ ఆఫ్ ఇండియా, మచిలీపట్టణం డివిజనల్ ఆఫీసువారిచే మచిలీపట్టణం డివిజనల్ ఆఫీసువారిచే శ్రీ దబ్బూరి భాస్కరరావు జీవితముపై జారీ చేయబడిన నెం. 36261136 రు గల పాలసీ పోయినదని తెలియవచ్చినది.

ఈ ప్రకటన తేదీ నుండి ఒక మాసము రోజు మా కెలాంటి అభ్యంతరములు రాకున్నచో తిరిగి డూప్లికేటు పాలసీ ఇవ్వబడును.

మచిలీపట్టణం 15-6-71 } (సం) యం. రామారావు, సీనియర్ డివిజనల్ మేనేజరు

టెండరు నోటీసు

కృష్ణాజిల్లా, బందరు తాలూకా చెన్నూడు గ్రామ పంచాయితీ కార్యాలయములో ఎగ్జిక్యూటివ్ ఆఫీసరుగారి ద్వారా 21-6-71 తేదీ సాయంత్రం 5 గంటవరకు సిమెంటుపై పుడు (3'-0", 1'-6", 1'-0") సిమెంటు పైపులు వాటికాలర్లు పంచాయితీ ఆఫీసువద్దకు చేర్చించుటకుగాను టెండరు పిలువబడినది. టెండరు దరఖాస్తులతో రూ 75/- ధరావతు చెల్లించిన రశీదు జతపరచి పంపవలెను.

ఇతర వివరములు ఆఫీసు పనిచేయు సమయములో తెలుసుకొనవచ్చును.

(సం) యస్. రామకృష్ణ ప్రసాద్
ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు
చెన్నూడు గ్రామ పంచాయితీ

పనికిరాకుండా పోతున్న లిఫ్ట్ ఇరిగేషన్ పథకాలు

నందిగామ తాలూకా రైతుల ఆందోళన

("ఆంధ్రజ్యోతి" విలేకరి) నందిగామ, జూన్ 14—

కృష్ణాజిల్లా నందిగామ తాలూకాలో సుమారు 25 లక్షల రూపాయల వ్యయంతో రాష్ట్ర ప్రభుత్వం అమలుపరిచిన లిఫ్ట్ ఇరిగేషన్ పథకాలు తమ వ్యవసాయానికి ఎందుకు పనికి రాకుండా పోతున్నాయని వాటి ఆయకట్టు ప్రాంతాలలోని రైతులు తమ తీవ్రమైన ఆందోళనను వెలిబుచ్చుతున్నారు

ఈ లిఫ్ట్ ఇరిగేషన్ పథకాలను అమలు పరచే ఆయకట్టు ప్రాంతాలలో చేలను దాగు చేసే కోవిడానికి, వ్యవసాయాను కూలంగా చేసికోవడానికి అప్పులు తెచ్చుకుని ఇరుమూడు ఎదీ లక్షల రూపాయల వరకు పెట్టుబడులు పెటారని. ఈ మొత్తం వృథా అయిపోయినట్లేనని, ఈ చేలకు అటు మెట్ట ఇటు మాగాణి పైర్లు కూడా పండకపోవ డంతో సాలీనా సుమారు నాలుగు లక్షల రూపాయల మేరకు నష్టం సంభవిస్తున్నదని రైతులు తమ విచారాన్ని వ్యక్తం చేస్తున్నారు.

చెవిటికల్లు లిఫ్ట్ ఇరిగేషన్ పథకం కింద నాలుగు వందల మాత్రమే పేద్యం అవుతున్నది.

దంగవరం లిఫ్ ఎత్తకం కింద 450 ఎకరాలు వుండగా కేవలం 60 ఎకరాలు మాత్రమే సాగవుతున్నది.

పున్నవరి లిఫ్కింద ఎనిమిది వందల ఎకరాలు వుండగా 380 ఎకరాలు మాత్రమే సాగవుతున్నది.

ఏటూరు లిఫ్ట్‌కింద వెయ్యి ఎకరాలు వుండగా కేవలం నాలుగు వందల ఎకరాలకు మాత్రమే నీరు అందుతున్నది.

కాట్రేనిపల్లి

ఇలా ఎన్నింటినైనా పేర్కొనవచ్చును కాని, కాట్రేనిపల్లి పంపింగ్ స్కీమ్ మాత్రం పైలను దాదుగంగా నష్టపరుస్తున్నటు తెలుస్తున్నది.

దీనికి కేంద్ర మంత్రి డాక్టరు కె. ఎల్. రావు 1966 సెప్టెంబరు 15 వ తేదిన శంకుస్థాపన చేయగా, ఆయన పునాదిరాయి వేసిన బోటుకు వంద అడుగుల అవతలగా దీనిని నిర్మించి 1967 ఆగస్టు 18 వ తేదీన నీటిని వదిలారు

ఈ పథకం ఆయకట్టు 425 ఎకరాలుకాగా కేవలం 28 ఎకరాలకు మాత్రమే ఇక్కడ నీటి సరఫరా జరుగుతున్నది.

ఈ పథకం కోసం సుమారు నాలుగు లక్షల రూపాయలను ఖర్చుచేశారు. మూడు మోటార్లను అమర్చారు అయితే ఎవిసేసేది ఒక్కటే. రెండు మోటార్లు ఎప్పుడు మురిగిపోతూ చెడిపోతూనే వుంటాయి వాటి మరమ్మతులు పూర్తయ్యేటికి సుమారు నాలుగు నెలలు పడుతుంది ఈ మోటార్లమీద 30 అడుగుల నీరు నెట్టాలి కూడా వున్నాయట అయితే శాస్త్రిడు రావు శంకుస్థాపన చేసిన ప్రదేశంలోనే దీనిని నిర్మించి వుంటే ఈ మోటార్లు ఇలా మునిగవని రైతులు చెబుతున్నారు.

ఈ విషయాన్ని పందూయతి సర్పంచ్ శ్రీ దిగుమర్తి వరప్రసాదరావు ఎన్నిసార్లు అధికార్ల దృష్టికి తీసుకువెళ్ళినా ప్రయోజనం కలగలేదని తెలుస్తున్నది.

దీనికి 1/3 వ మైలువద్ద అక్విడక్టును కట్టారు. అది ఎగిలిపోయింది దానిని బాగు చేయలేదు 1/3 వ మైలువద్ద కల్వర్టును కట్టాలి ఇది లోఎత్తుగా వుండడంతో ఏ పిగువకు వచ్చాక.

నందిగామ సమితి ప్రెసిడెంటు శ్రీ ముక్కపాటి వెంకటేశ్వరరావు ఈ లిఫ్ ఇరిగేషన్ పథకాల వైఫల్యాల విషయమై ఎగిక్యూటివ్ ఇంజనీరుకు వివరించారని, అయినా ఫలితం కనుపించలేదని. ఇంతవరకు ఏమీ చర్యలు తీసికోలేదని తెలుస్తున్నది.

ఇప్పుడు నారుపోసే సమయం రావడంతో రైతులు తిరిగి ఆందోళన చెందుతున్నారు. తమ చేలు అటు మెట్టపైర్లకు కాని, ఇటు మాగాణి సాగుకుకాని పనికిరాక, రెంటికి చెడ్డామే అని ఈ లిఫ్టులకింద ఆయకట్టు రైతులు విచారిస్తున్నారు

ప్రభుత్వం సత్వర చర్యలను గైకొని ఈ పథకాల ప్రయోజనం ఆయకట్టుల రైతులందరికి లభించేటట్లు చూడవలసిన నందిగామ సమితి అధ్యక్షులు శ్రీ ముక్కపాటి వెంకటేశ్వరరావు విజ్ఞప్తి చేశారు.

బందరులో అనాథ శరణాలయం

జిల్లా కస్తూరిబా సేవా సంఘంచే ప్రారంభం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

బందరు జూ 14 — గాంధీజీ శత జయంతి సందర్భంగా 61 వేల రూపాయల తో సేకరించిన భవనంలో అనాథ శరణాలయాన్ని మొన్న ఇక్కడ ప్రారంభోత్సవం జరిగింది

ఈ శరణాలయాన్ని కృష్ణాజిల్లా గాంధీ కస్తూరిబా సేవాసంఘం నిర్వహిస్తుంది.

ఈ శరణాలయం 20 మంది అనాథలు, లేక నిరుపేదలైన బాలికలకు భోజన, వసతి కల్పించి విద్య గరపుతారు.

సాంఘిక సంక్షేమ శాఖ నడుపుతున్న శరణాలయాలమాదిరిగానే ఈ శరణాలయాన్ని కూడా నిర్వహిస్తారు

ఈ శరణాలయానికి అధికారులు. ఆసిస్టెంటులు కలసి లక్షరూపాయల నిధి సేకరించినట్లు సేవాసంఘం అధ్యక్షురాలు శ్రీమతి మణిబాయి తెలియజేశారు.

శరణాలయంతో పాటు ఈ సంస్థ బాలికలకు టైప్‌రైటింగ్ ఇన్‌స్టిట్యూట్ నడుపుతున్నది. ఊరగాయలువంటి గృహోపయోగకరమైన వస్తువులను విక్రయిస్తారు.

ఈ భవన నిర్మాణానికి రాష్ట్ర కస్తూరిబా సేవాసంఘం ధర్మ శ్రీమతి దుర్గాబాయి దేశ్‌ముఖ్ ఎకరాలు మరాళంగా ఇచ్చారు.

ప్రారంభోత్సవ సభకు శ్రీ ఎస్. వి. గోపాలరావు శ్రీ తురగా వెంకటరావు, శ్రీమతి ఎ. సక్కుబాయి హాజరైనారు

జిల్లా గ్రంథాలయ సమాఖ్య ఆధ్వర్యంలో శ్రీయుత్ మహిళలకు గ్రంథాలయాన్ని నడపాలని కూడా నిర్ణయించారు.

కృష్ణాజిల్లాలో షెడ్యూల్డ్ కులాల హౌసింగ్ సొసైటీ

బందరు జూన్ 14 కృష్ణా జిల్లా షెడ్యూల్డ్ కులాలు షెడ్యూల్డ్ తెగలు గ్రూపు లభించని తెగివారికొసం సహకార గృహనిర్మాణ సంస్థను రిజిస్టర్డ్ సంస్థగా రూపొందించటం జరిగింది ఈ సంస్థ కార్యక్రమాలు గత నెల 13 వ తేదీ నుంచి కొనసాగుచున్నవి. హౌసింగ్ సంస్థలోని ప్రతి సభ్యుడు తన వాటా దనంక్రింద 10 రూపాయల మొత్తం చెల్లించవలసి వున్నది ఈవాటాధనం 60 రూపాయల మేరకు పెరగడానికి ప్రభుత్వం 50 రూపాయ మొత్తాన్ని సరళంగా ఇస్తుంది.

హౌసింగ్ సొసైటి సభ్యుల ఇళ్లు నిర్మించుకోవడానికి వారికి వివిధిగా 1800 రూపాయల మేరకు రుణం లభిస్తుంది జిల్లాలో ఏర్పాటయే ఈ సహకార గృహ నిర్మాణ సంస్థలకు రాష్ట్రప్రాయికో సమాఖ్య ఏర్పాటు చేసే ప్రతిపాదన ఉన్నది

ఇటీవల జరిగిన జిల్లా సహకార గృహ నిర్మాణ సంస్థ డైరెక్టర్ బోర్డు సమావేశానికి కృష్ణా జిల్లా కలెక్టరు (బోర్డు చైర్మెన్) అధ్యక్షత వహించారు

సొసైటీలో సభ్యులుగా చేరుకొనువారి వద్దనుంచి అడ్వాన్సు ఎకరాలను సేకరించడానికి సమావేశం నిశ్చయించింది జిల్లాకు రాష్ట్ర ప్రభుత్వం ఎంత మొత్తం కేటాయించేది త్వరలో తెలుస్తుంది అ సమాచారం అందిన తర్వాత జిల్లాలోని నిర్మించనున్న 17 ఇళ్ళ దాసులకు విడివిడిగా దర్ఖాస్తు ప్రత్యేకించడం జరుగుతుందని సమావేశం తెలియజేశారు.

తూర్పు గోదావరిజిల్లా గ్రామాలలో 30 లక్షల రూపాయల ఖర్చుతో 2400 ఇళ్ళు నిర్మించే కార్యక్రమాన్ని అమలుకు రేపు కోవడం జరిగింది ఈ ఇళ్ళు షెడ్యూల్డు కులాల షెడ్యూల్డు తెగలవారి కోసం నిర్మిస్తున్నట్లు సమావేశంలో తెలిపారు. జూన్ నెలాఖరులోగా ఈ ఇళ్ళ నిర్మాణం పూర్తి అవుతుంది నారు.

560 రీటర్ల కాపుసారా జప్తు 16 మంది అరెస్టు

రాజమండ్రి జూన్ 14— రాజమండ్రిలోని బ్యాబుయిట్ పోలీసు స్టేషన్ పరిధిలో శ్రీయుతులు ఎస్. సేతురావు కె. సత్యనారాయణ ఎస్. పీటర్ ఇటీవల 560 లీటర్ల కాపు నారాయి. తీసుకువెడుతున్న వారిని పట్టుకున్నారు. కాపు నారాయి వారిలో అక్రమంగా రవాణా చేస్తున్నారన్న అభియోగంపై 16 మందిని అరెస్టు చేశారు.

అరెస్టయిన వారు, అరెస్టు అయిన 16 మందిని రాజమండ్రి మెజిస్ట్రేటు ముందు హాజరు పరచగా 15 రోజుల రిమాండ్ విధించినట్లు తెలిసింది

అరెస్టయిన వారిలో ఇద్దరు మహిళలు కూడా వుండడం విశేషం. వారిని రాజమండ్రి జిల్లా జైలుకు పంపించి విచారణ జరుపుతున్నారు.

విశాఖపట్నం మాజీ సైనికుల సహకార సంస్థకు 5 కొత్త బస్సులు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

విశాఖపట్నం, జూన్ 14 — రెండవ ప్రపంచ యుద్ధం తర్వాత వైన్యంలో పని చేసిన సైనికులకు ఆర్థిక సహాయం చేయడానికి సమకూర్చిన నిధులనుంచి కొంత మొత్తంలో అయిదు బస్సులను కొనుగోలు చేసి వాటిని విశాఖపట్నంలోని మాజీ సైనికుల మోటారు ట్రాన్సు పోర్టు కోఆపరేటివ్ సొసైటీకి మొన్న అందజేశారు. సొసైటీ సభ్యులు ఈ బస్సులను ఇక్కడ అయిదు రూట్లలో నడుపుతారు.

ఈ సందర్భంలో జరిగిన సభలో సహకార సంస్థల రిజిస్ట్రార్ శ్రీ సయ్యద్ హమీమ్ అలీ ఈ కొత్త బస్సులకు ప్రారంభోత్సవం చేశారు. సభకు రాష్ట్ర ఆర్థికశాఖ డిప్యూటీ సెక్రటరీ శ్రీ ఎస్ ఆర్. శంకరం అధ్యక్షత వహించారు

తొలుత జిల్లా సహకార సంస్థల రిజిస్ట్రార్ శ్రీ జి. ఎల్. వెంకటపతిరాజు సభికులకు స్వాగతం చెప్పి విశాఖపట్నం మాజీ సైనికులమోటారు ట్రాన్సుపోర్టు కోఆపరేటివ్ సొసైటీద్వారా జరిగిన కృషిని వివరించి ఈ సొసైటీ తమపున మరికొన్ని కొత్త వాహనాలు (బస్సులు) ఖరీదు చేయడానికి అవసరంగా మరో నాలుగు లక్షల రూపాయల మొలాన్ని రుణంగా మంజూరుచేయవలసిందని రిజిస్ట్రార్‌ను కోరారు.

తర్వాత సొసైటీ ఎక్స్ ఆఫీషియో ప్రెసిడెంటు, విశాఖ కలెక్టర్ పర్సనల్ అసిస్టెంట్ శ్రీ కె ఆర్ వినాయక్ మాట్లాడుతూ పి.డబ్ల్యు.డి.ఆర్. సంస్థ తన నిధులనుంచి మూడు లక్షల రూపాయల మొత్తాన్ని సొసైటీకి మంజూరు చేసిందని ఈ మొత్తంతో నాలుగు కొత్త బస్సులను ఖరీదు చేశారని, ఒక పాతబస్సును రిపేరు చేయించారని అన్నారు

సహకార సంస్థల రిజిస్ట్రార్ శ్రీ సయ్యద్ హమీమ్ అలీ అయిదు బస్సులకు ప్రారంభోత్సవం చేస్తూ ఈ కోఆపరేటివ్ సంస్థలోని కార్మిక సభ్యులు సంస్థపట్ల ఏదేయులై వుండాలని సొసైటీకి మంచి లాభాలు వచ్చేటట్లు చూడాలని ప్రయాణికుల అవసరాలు కూడా గమనించాలని అన్నారు.

ఇక్కడి జరిగిన మరో సభలో విశాఖ మాజీ సైనికుల మోటారు ట్రాన్సుపోర్టు కోఆపరేటివ్ సొసైటి డైరెక్టర్ శ్రీ అప్పల స్వామి మాట్లాడుతూ విశాఖపట్నంలో టాక్సీ డ్రైవర్ల కోఆపరేటివ్ సొసైటీని ఏర్పాటు చేసే విషయమై చర్చలు జరిపినట్టు తెలియచేశారు.

సమావేశానికి సహకార సంస్థల రిజిస్ట్రార్ శ్రీ హమీమ్ అలీ అధ్యక్షత వహిస్తూ టాక్సీ డ్రైవర్ల కోఆపరేటివ్ సొసైటికి 15 టాక్సీలు లభించేటట్లు చూస్తానని హామీ యిచ్చారు. నిజమైన టాక్సీ డ్రైవర్లకే టాక్సీలు లభించేలా జరుగుతుందని ఆయన చెప్పారు. డ్రైవర్ల సొసైటీ కార్మికులకు భీమా సౌకర్యం కల్పించడానికి బిర్లాకంపెనీ గ్రూప్ ఇన్సూరెన్సు పథకం గురించి ఆయన వివరించారు

ఈ పథకం క్రింద ప్రతి కార్మికుడు యాజమాన్యవాటా రుణ మొత్తాన్ని చెల్లిస్తూ రోజుకు 37 పైసలు చొప్పున ప్రీమియం చెల్లించాలని ఆయన చెప్పారు ఈ భీమా పాలసీ తీసుకున్న డ్రైవరు మృతి చెందితే అతను టాక్సీకోసం చేసిన రుణం తీర్చవలసిన బాధ్యత అతని కుటుంబం మీద పడదని, అతని టాక్సీ అతని కుటుంబానికి ఉచితంగా లభిస్తుందని టాక్సీకి చెల్లించవలసిన రుణాన్ని ఇన్సూరెన్సు కంపెనీ తీరుస్తుందని శ్రీ సయ్యద్ హమీమ్ అలీ చెప్పారు.

తొలుత శ్రీ వెంకటపతిరాజు సభికులకు స్వాగతం చెప్పారు.

ఇమ్మంజిలా గ్రామంలో హరిజనుల పట్ల అత్యాచారం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, జూన్ 14— ఖమ్మంజిల్లా ఇల్లెందు తాలూకాలోని రెండు ఏజన్సీ గ్రామాలలో కలచిన నాలుగు, ఏడు తేదీలలో హరిజనులు, గిరిజనులపై ఇతర కులాలవారు కర్రలతో, మారణాయుధాలతో దాడి జరిపినట్లు తెలుస్తున్నది, హరిజనులు, గిరిజనులు తమ పొలాలలో వ్యవసాయం చేసుకుంటుండగా ఈ సంఘటన జరిగిందని తెలుస్తున్నది. ఈ కొట్లాటలో పలువురు హరిజనులు గాయపడినట్లు తెలుస్తున్నది. గాయపడిన వారిలో కొందరు ఇప్పటికి ఆస్పత్రిలో వున్నారు.

ప్రాంతంలో భీకరమైన వాతావరణం నెలకొంది. ఈ అత్యాచారాలకు గురియైన వారికి ఇంతవరకు రక్షణ లభించలేదు.

శ్రీ కత్తి నాగయ్య నాయకత్వాన 11 మంది సభ్యులగల ప్రతినిధివర్గం హోంమంత్రి శ్రీ వెంగళరావును కలుసుకుని ఈ విషయం చెప్పినట్లు విదితమవుతున్నది.

కొత్తగూడెంలో శ్రీ చంద్రంచే నిరశనదీక్ష విరమణ

కొత్తగూడెం, జూన్ 14 — స్థానిక ఆంధ్ర, ఎస్సీ కళాశాల యాజమాన్యాన్ని ప్రభుత్వం స్వాధీనం చేయవలసిందని కోరుతూ జూన్ ఒకటవ తేదీనుంచి నిరవధికంగా నిరశన దీక్ష కొనసాగిస్తున్న శ్రీ కె. చంద్రం ఎనిమిదవరోజే రాత్రి మంత్రిఇచ్చిన హామీపై నిరాహారదీక్ష విరమించారు.

కళాశాలపై వచ్చిన అభియోగాలను విచారించడానికి విద్యాశాఖ డైరెక్టర్‌పు సంయుక్త శాఖ అధికారులను పంపిస్తామని, అభియోగాలు రుజువైతే కళాశాలకు ప్రభుత్వం ఇచ్చే గ్రాంటులను నిలిపివేస్తుందని హోంమంత్రి శ్రీ వెంగళరావు హామీ ఇచ్చారు.



ఆకిరిపల్లిలో ఆంధ్రబ్యాంకి శాఖను బ్యాంకి రీజనల్ మేనేజర్ శ్రీ యండూరి నారాయణరావు ప్రారంభోత్సవం చేస్తున్నప్పటి చిత్రం

నైతిక పతనానికి దోహదంచేసే చర్యలు

సమాజంలో అరికట్టవలెనని ప్రభుత్వానికి కృష్ణాజిల్లా మహిళాజనసంఘం సూచన

విజయవాడ, జూన్ 14—

సమాజంలో నైతిక పతనానికి దోహదంచేసే ప్రతి చర్యను అరికట్టడానికి ప్రభుత్వం ప్రస్తుతం వున్న అధికారాలను కట్టుదిట్టంగా అమలుపరచవలెనని కృష్ణా జిల్లా మహిళా జనసంఘం సూచించినది.

భారతీయ మహిళా జనసంఘం కృష్ణా జిల్లా మహాసభలు మొన్న ఇక్కడి కొత్త పేట శ్రీ ఈదిన అప్పలస్వామి ధర్మసత్రంలో శ్రీమతి లక్ష్మీవరపు అదిలక్ష్మి అధ్యక్షతన జరిగాయి. శ్రీమతి అమ్మనమించి పర్వత వ్రాయి సభను ప్రారంభించారు. శ్రీమతి జూపూడి హైమవతి తదితరులు సభలో ప్రసంగించారు

సహధర్మచారిణిగా, మాతగా అత్యున్నతి స్థానమందుకున్న ఈ దేశంలో స్త్రీ ఒక విలాస వస్తువుగా, స్త్రీ-పురుష సంబంధాన్ని కేవలం కామానికి పరిమితం చేసే విధంగా చౌకబారు సెక్సు పుస్తకాలు, కథలు, సినిమాలలో చేసే నృత్యాల ద్వారా ప్రకటనలద్వారా అంగాంగ ప్రదర్శనలు స్త్రీజాతికి అవమానకరంగా వున్నాయని సీరు భావించారు.

ఆంధ్రప్రదేశ్ నుంచి కొంతాయి మొదలయిన ప్రాంతాలకు యువతులను మోసంతో తరలించుకొని పోయి వ్యభిచార గృహాలకు అమ్మడం జరుగుతున్నట్లు రాష్ట్ర శ్రీ సంక్షేమ శాఖ మంత్రి శ్రీమతి రోజా మిస్త్రీ అంగీకరించారని. దీనిని అరికట్టడానికి తీవ్రమైన చర్యలను తీసుకోవలెనని సీరు కోరారు

పల్లెలలో, పట్నాలలోగల పేద, మధ్యతరగతి కుటుంబాల వారు తమ ప్రస్తుత ఆదాయంతో జీవితం గడపడం అసాధ్యమవుతున్నదని కనుక, వారి ఆదాయాలు లోటును పూరించడానికి, వారి కొనుగోలు శక్తిని పెంపొందించడానికి మధ్యాహ్న సమయాలలో, తీరుబడి సమయాలలో కుటుంబ స్త్రీలు ఇంటిపట్టున వుండి ఎని చేసికోవడానికి వీలయిన గ్రామీణ చిన్న తరహా పరిశ్రమలకు ప్రణాళికలో అత్యధిక ప్రాధాన్యతను ఇవ్వవలసిందని ప్రభుత్వాన్ని కోరుతూ కూడా సీరు తీర్మానించారు.

అంతర్జాతీయ కార్మిక శాసనాలలో స్త్రీ కార్మికులకు కలిగించిన వసతులుగాని అభివృద్ధి చెందిన దేశాలలో స్త్రీలకు లభ్యం చేసిన వసతులు కాని, మనదేశంలో స్త్రీ కార్మికులకు తద్విరీత్యా లభింపచేయకపోవడం పట్ల ఈ సభవారు తమ నిరసనను తెలియజేశారు

కృష్ణాజిల్లా మహిళా జనసంఘం సమితికి అధ్యక్షులుగా శ్రీమతి లక్ష్మీవరపు అదిలక్ష్మిని కార్యదర్శిగా శ్రీమతి కిశాంటి సరస్వతిని, కోశాధికారిగా శ్రీమతి జవ్వాజి గంగరత్నాన్ని ఎన్నుకొన్నారు.

విజయవాడ మహిళా జనసంఘం సమితికి అధ్యక్షులుగా శ్రీమతి బోను భద్రమ్మను, కార్యదర్శిగా శ్రీమతి కె. రంగనాయకమ్మను, కోశాధికారిగా శ్రీమతి మాచేటి సరస్వతమ్మను తీరు ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు.

గుంటూరు లయన్స్ క్లబ్బుకు నూతన కార్యవర్గం ఎన్నిక

గుంటూరు, జూన్ 14—ఇటీవల ఇక్కడి లయన్స్ క్లబ్బుకు ఈ కింది నూతన కార్యనిర్వాహకవర్గాన్ని ఎన్నుకున్నారు:

అధ్యక్షులు: డాక్టరు జి. లక్ష్మీపతి, ఉపాధ్యక్షులు: డాక్టరు గార్లపాటి జార్జనరావు శ్రీ మద్ది వెంకటబ్బారావు. శ్రీ పి. వి. ఎస్. నరసింహారావు, కార్యదర్శి: శ్రీ గుడివాడ సోమశేఖరరావు. సహకార కార్యదర్శి: శ్రీ మారపనేని దుర్గా సుబ్రహ్మణ్యశాస్త్రి కోశాధికారి: శ్రీ టి. జి. రాజు, రైస్ ట్రస్టర్ శ్రీ కోట రామచంద్రరావు. రైస్ టేమర్ శ్రీ ఎం. ఎస్. ఆర్. ప్రభాకరరావు

డైరెక్టర్లు: శ్రీయుతులు చెన్నా వెంకటకన్నారావు, కె. మల్లికార్జున్, లలాటి రాధాకృష్ణారావు, ఎం. ఎస్. సామ్యశివరావు, కె. చంద్రమోళి రవీంద్ర, డి. అవధాని. డాక్టర్ టి. శ్రీనివాస్. సి. రాధాకృష్ణమూర్తి, ఎస్. వి రమణకుమార్, కుంటేటి. పి ఆర్. కె. సుబ్బాలు, డాక్టరు సి కృష్ణాజనరావు, ఆర్. పి. ఎస్. ప్రసాద్.

"ఏలూరు కాల్వకు నీరు వదలాలి"

ఎం. ఎల్. ఎ. శ్రీ మాలె వెంకటనారాయణ విజ్ఞప్తి

ఏలూరు, జూన్ 14 — ఏలూరు కాలువకు నీటిని వదులుతున్నట్టు ప్రభుత్వం ఇదివరకే ప్రకటించినా ఇంతవరకు ఈ ప్రాంతానికి నీరు రాలేదని, సేద్యానికి నీరు లేనందువల్ల రైతులు బాగా ఇబ్బందిపడుతున్నారని ఏలూరు శాసనసభ్యుడు శ్రీ మాలె వెంకటనారాయణ నేడిక్కడ ప్రకటించారు.

కాలువకు నీటి వెంటనే వదలి రైతుల కడగండ్లను సత్వరమే తీర్చాలని ఆయన ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

విజయనగరంలో ప్రిస్టేజి ప్రెషర్ కుక్కర్‌పై వంట ప్రదర్శనం

విజయవాడ, జూన్ 14— స్థానిక జూనియర్ ఛాంబర్ ఆధ్వర్యాన మొన్న ఇక్కడి ఎస్. వి హాలులో స్త్రీలు పురుషులు, పిల్లలసమక్షంలో ప్రిస్టేజి ప్రెషర్ కుక్కర్‌పై వంటల ప్రదర్శనం జరిగింది. ఛాంబర్ పూర్వ అధ్యక్షులు శ్రీ భాగ్‌మీర్‌పురి ఈ కుక్కర్‌పై కొన్ని వస్తువులను కొద్ది నిమిషాలలోనే వండి చూపారు. ఆయన ఈ విధంగా తయారుచేసిన తినుబండారాలను అతిథులకు పెట్టించారు. పిల్లలకు మిఠాయి వస్తువులను పంచిపెట్టారు.

గుంటూరు జిలా మంగళ వాద్య కళాకారుల సమావేశం

గుంటూరు, జూన్ 14. మొన్న ఇక్కడి జిలా కాంగ్రెసు కార్యాలయంలో గుంటూరు జిల్లా మంగళవాద్య కళాకారుల సమావేశం జరిగినది.

రాష్ట్ర సంఘం అధ్యక్షులు శ్రీ వనమ మూర్తి రావారావు ఈ కళాకారుల ఇబ్బందులను వివరించారు.

గౌరవాధ్యక్షులుగా శ్రీ తిరువళ్లూరు సుబ్రహ్మణ్యం అధ్యక్షులుగా, శ్రీ పుంతలగంటి పుల్లయ్య సాహెబ్, ప్రధాన కార్యదర్శిగా శ్రీ గుంటుపల్లి రామమూర్తిని ఎన్నుకొనబడినారు.

తెనాలిలో అష్టావధానం

తెనాలి, జూన్ 14 — శ్రీనాగార్జున సమితి సమాఖ్య ఆధ్వర్యంలో మొన్న ఇక్కడ శ్రీ ఎ. నాగభూషణం అష్టావధానం చేశారు.

శ్రీ నాగభూషణం డివ్యూటి కలెక్టర్‌గా పని చేస్తున్నారు.

సూతన రీతిలో జరిగిన ఈ అవధానానికి శ్రీ పి. వేణుగోపాల్ అధ్యక్షత వహించారు.

శ్రీ ఎస్. వెంకటరావు అవధానికి శాలువ కప్పి సత్కరించారు.

శ్రీ చక్రపాణి వందన సమర్పణచేశారు.

విజయవాడలో సన్మాన సభ

విజయవాడ, జూన్ 14— కృష్ణా జిల్లా ఆరోగ్యహామీ సంఘం ఆధ్వర్యాన ఇక్కడి రామమోహన లైబ్రరీ హాల్‌లో 16 వ తేదీ మధ్యాహ్నం 2-30 గంటలకు రాష్ట్ర సంఘం అధ్యక్షులు శ్రీ అయిలాపురం వేంకయ్యకు సన్మానం జరుగుతుంది.

ఆంధ్రప్రదేశ్ అధికార కాంగ్రెసు ప్రెసిడెంటు శ్రీ పి. నరసారెడ్డి అధ్యక్షత వహించే ఈ సభకు రాష్ట్ర మంత్రి శ్రీ అనగాని భగవంతరావు ప్రారంభిస్తారు. పెక్కు మంది ప్రముఖులు ఉపన్యసిస్తారు.

"ఆంధ్ర బ్యాంకి" 224 వ శాఖ

ఆగిరిపల్లిలో స్థాపన

ఆగిరిపల్లి, జూన్ 14— "ఆంధ్ర బ్యాంకి" 224 వ బ్రాంచిని కృష్ణాజిల్లా ఆగిరిపల్లిలో స్థాపించారు.

శ్రీ దేవుంపల్లి శ్రీరామమూర్తి దీనికి ప్రారంభోత్సవం చేశారు.

బ్యాంకి అసిస్టెంట్ జనరల్ మానేజరు శ్రీ నడింపల్లి సూర్యనారాయణరావు అధ్యక్షతన సభ జరిగినది.

రీజినల్ మేనేజరు శ్రీ యండూరు నారాయణరావు. శ్రీ మాదల వెంకటేశ్వరరావు, శ్రీ మానేపల్లి సర్వ లక్ష్మీనారాయణరావు, శ్రీ దేవుంపల్లి శ్రీరామమూర్తి సభలో ఉపన్యసించారు.

ఆగిరిపల్లి బ్రాంచి ఏజెంటు శ్రీ ఎం. అహోబిలరావు ధన్యవాదాలను తెలిపారు.

24 మంది నక్సలైట్లకు శిక్షల విధింపు

ఖమ్మం, జూన్ 14— స్థానిక సబ్-డివిజనల్ మేజిస్ట్రేటు శ్రీ వై. సీతారామమూర్తి నూగూరు తాలూకాకు చెందిన 24 మంది నక్సలైట్లు అనబడే నిందితులకు భారత శిక్షాస్మృతి సెక్షనులు 143, 325, 379 109 కింద వివిధ రకాలుగా శిక్షలను విధించారు.

ఇద్దరు నిందితులకు ఒక్కొక్కరు వంద రూపాయలు జరిమానా చెల్లించవలెనని, లేక అదనపు వారాలపాటు జైలు శిక్షను అనుభవించవలెనని, ఏడుగురు ఒక్కొక్కరు రు. 75 లను జరిమానా చెల్లించవలెనని, లేకుంటే అదనపు వారాలపాటు జైలుశిక్షను అనుభవించవలెనని, మిగిలిన 15 మంది నిందితులు ఒక్కొక్క సంవత్సరం మంచి నడత నడుచుకోవడానికి ఒక్కొక్కరి హామీతోపాటు బాంధను ఇవ్వవలెనని కోర్టువారు తీర్పుచెప్పారు.

పెనుమంట్ర సమితి సమావేశం

పెనుమంట్ర, జూన్ 14— పశ్చిమ గోదావరిజిలా పెనుమంట్ర సమితి సర్వసభ సమావేశం మొన్న ప్రెసిడెంటు శ్రీ పంతెన భావరాజు అధ్యక్షతన జరిగినది,

బంగ్లాదేశ్ ప్రజలకు సానుభూతిని తెలుపుతూ ఏకగ్రీవంగా తీర్మానించి, బంగ్లాదేశ్ శరణార్థులకు సహాయం చేయడానికి సభ్యులు రు. 486 లను విరాళంగా యిచ్చారు ఈ మొత్తంలో సమితి అధ్యక్షులు శ్రీ భావరాజు రు. 116 లను ఇచ్చారు.

సమితికి శాశ్వత భవన నిర్మాణానికి అనుమతిందవలసినదిగా ప్రభుత్వంవారిని కోరుతూ సీరు తీర్మానించారు.

సమితిలోని వివిధ గ్రామాల ప్రజలకు హిస్సా తెగులు వివారణార్థం ½ విరాళంతో వంద ప్రేయర్లను సగటున చేయడానికి కూడా సీరు తీర్మానించారు.

భారతీయ నాట్య సంఘం విశిష్టత

ప్రపంచ నాటక సంస్థ కార్యవర్గానికి ఎన్నిక

హైదరాబాద్, జూన్ 14— జూన్ పన్నెండవ తేదీన లండన్‌లో జరిగిన ప్రపంచ అంతర్జాతీయ నాటకోత్సవ పోటీలను నిర్వహించే ఐక్యరాజ్య సమితి వైజ్ఞానిక సంస్థ ఐ. టి. ఐ. కార్యవర్గం సర్వదేశాలా భారతీయ నాట్య సంఘం ఎన్నికైంది.

అంతర్జాతీయ సంస్థకు ప్రాతినిధ్యం వహించడం భారతీయ నాటక రంగానికి గర్వకారణంగా భావిస్తున్నారు

మెదక్ జూనియర్ కాలేజి వార్షికోత్సవం

మెదక్, జూన్ 14— స్థానిక గవర్నమెంట్ జూనియర్ కాలేజి వార్షికోత్సవం ఇటీవల ఇక్కడ శాసనసభ్యుడు శ్రీ రాజా రామచంద్రారెడ్డి అధ్యక్షతన జరిగింది. రాష్ట్ర సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి శ్రీ ఎ. వాసుదేవరావు విద్యార్థులకు పీఠాలు సందేశం ఇచ్చారు.

తొలుత కాలేజి విద్యార్థి సంఘ అధ్యక్షులు స్వాగత వచనం సమర్పించారు. కాలేజి ప్రిన్సిపాల్ సంస్థ కార్యక్రమాలనివేదికను చదివారు. విద్యార్థి సంఘ కార్యదర్శి సంఘ నివేదికను చదివారు. సభలో రాష్ట్రమంత్రి శ్రీ ఎ.వాసుదేవరావు ప్రసంగిస్తూ, విద్యా వ్యాసంగాలపట్ల దృష్టిని కేంద్రీకరించి వలసిందని క్రమశిక్షణ కార్యక్రమాలు పెంపొందించుకొని ఉత్తమ పౌరులుగా రూపొందివలసిందని ప్రస్తుత రాజకీయాలకు దూరంగా వుండి రాజకీయ ధోరణులను జాగ్రత్తగా గమనించి వాటి తీరుతెన్నులను సరిగా అవగాహన చేసుకొనవలసిందని విద్యార్థులకు విజ్ఞప్తి చేశారు. శరీరద్వారంకోసం శరీరవ్యాయామానికి సంబంధించిన కార్యక్రమాలలో పాల్గొన వలసిందని శ్రీ రాజారామచంద్రారెడ్డి విద్యార్థులను కోరారు. వార్షికోత్సవం సందర్భంగా జరిగిన వివిధ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు రాష్ట్ర మంత్రి శ్రీ ఎ. వాసుదేవరావు బహుమతి ప్రదానం చేశారు.

పేరుపులవాడ : కరీంనగరం జిల్లా

సిరిసిల్ల పంచాయతి సమితి సర్వసభ్య సమావేశం సర్పంచ్ శ్రీ రుద్రశంకరయ్య అధ్యక్షతన జరిగినది. సమావేశంలో గ్రామంలోని మురికికాల్వల నిర్మాణానికి సుమారు పదివేల రూపాయలను మంజూరు చేశారు.

షెడ్యూల్డ్ కులాలవారికి 2 వేల ఇళ్ల నిర్మాణం

తూర్పుగోదావరి జిల్లా హౌసింగ్ సొసైటీ నిర్ణయం

("ఆంధ్రజ్యోతి" విలేకరి) కాకినాడ, జూన్ 14—

తూర్పు గోదావరి జిల్లాలో ఇళ్ళ స్థలాలు పొందిన షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగలకు చెందినవారికి, హరిజనులకు సుమారు రెండు వేల ఇళ్ళు నిర్మించడానికి జిల్లా షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగల సహకార గృహ నిర్మాణ సంస్థ ఈ నెల 11 న ఇక్కడ జరిగిన సంస్థ డైరె

నిర్యాణం

మా తండ్రిగారైన శ్రీ దోనేపూడి

వెంకట్రామయ్యగారు

తి. 10-6-71 తేదీన విజయవాడలో పరమపదించినారు. పెద్దకర్మ తి. 19-6-71 తేదీ శనివారం విజయవాడలో మా స్వగృహమందు జరుగబడును. గాన బంధుమిత్రుల కందరికి తెలియపర్చడమైనది.

ఇట్లు,
దోనేపూడి రామకృష్ణప్రసాద్,
లింగం యూన్సీరాణి.
వేమూరి రత్నకుమారి
డా॥ అన్నే శివాజీ (మనుమరు)

లక్ష్మీపేట,
విజయవాడ-2.

ఆకాశవాణి

బుధవారం
జూన్-16

విజయవాడ

ఉ॥ 7-15 సుందరవల్లి సూర్యనారాయణ: క్లారినెట్, 7-45 హిందీపాఠం, 11-45 చిత్రతరంగిణి. మ॥ 12-00 డి. వి. పటాస్కర్. 12-30 ప్రగతి పథంలో కార్మికురాలు— వారి బాధ్యతలు— ప్రసంగం: టి. ఎమ్ కె. గాంధి. సా॥ 5-30 జంధ్యాల సత్యనారాయణమూర్తి: గాత్రం, 6-15 లలిత సంగీతం: పి. దేవసహాయం, 7-45 సమత - నాటిక, రచన: సిహెచ్. వెంకట్రావు, 8-15 గురువారపు దివ్య సందేశం ప్రసంగం: పి. సూర్యనారాయణ "దాసు", 9-45 లలిత సంగీతం: పి. దేవసహాయం.

హైదరాబాద్ - ఎ

ఉ॥ 7-15 సి ఎస్ రామలింగం:సితార్. 7-45 చిత్రసీమ. 8-30 షేక్ హుస్సేన్ సాహెబ్: క్లారినెట్, మ॥ 12-05 చిత్రసీమ 12-20 హిందీ పాఠం సా॥ 7-15 గాత్రర్ కె. రాజ్యలక్ష్మితో పరిచయం, 7-45 సమత - నాటిక. 8-15 జానపద గేయాలు, సమర్పణ: సేకరణ: వింజమూరి సీతాదేవి, 9-15 చిత్రసీమ 10-00 సి. ఎస్. రామ లింగం: సితార్.

హైదరాబాద్ - బి

ఉ॥ 6-10 భక్తి సంగీత్, 6-45 ఎన్. ఎ మహదేకర్, 7-15 చిత్రసీమ. మ॥ 2-20 సుగం సంగీత్: అబుల్ వహీద్, 2-30 శాస్త్రీయ సంగీత్, సా॥ 5-30 ఏలైవట్టు - కదంబ కార్యక్రమం. 8-15 కన్నడంలో కార్యక్రమం. 9-00 ఫిల్మిగానే.

మద్రాసు — ఎ

ఉ॥ 6-00 మంగళధ్వని, 7-00 సంగీతామృతం: ఎస్. సి. వసంతకోకిలం, 7-30 పి. ఎస్. నారాయణస్వామి: గాత్రం 8-45 చిత్రగానం, 9-10 పిల్లలకై, మ॥ 12-35 నాగర్‌కోయిల్ టి. లీలా, టి. సరోజ: గాత్రం, 2 10 ఎ. ముత్తయ్య: వీణ, 3-00 వి. హరిహర అయ్యర్: వయొలిన్, సా॥ 6-30 వాద్య సంగీతం, 6-45 చిత్రగానం. 8-00 నాటిక (తమిళం) 9-15 రూపకం (తమిళం) 9-45 సంగీతమంజరి 10-35 విడుంచి కేట్టై సమర్పణ: కూర వీరాన్.

మద్రాసు — బి

ఉ॥ 6-55 మంగళధ్వని 7-15 సంగీత మంజరి: కె. వీరమణి మ॥ 1-00 పాశ్చాత్య సంగీతం 1-40 వాద్యగోష్ఠి సా॥ 6-30 చెరవకురా-నాటిక రచన: ఎ. వి. సత్యనారాయణ 7-15 ఇయల్ భారతం 8-15 హిందూస్థానీ సంగీతం 9-15 స్పాట్ లైట్ 10-00 పాశ్చాత్య సంగీతం.

మలేసియా ప్రధానితో సిద్ధార్థ శంకర్‌రే భేటీ

కౌలాలంపూర్, జూన్ 14 — తూర్పు బెంగాల్ శరణార్థుల సమస్యపై కేంద్ర సాంఘిక సంక్షేమశాఖ మంత్రి శ్రీ సిద్ధార్థ శంకర్‌రే సోమవారంనాడు ప్రధాని అబ్దుల్ రజాక్‌తో చర్చలు జరపుతారని భారత హైకమిషన్ అధికార ప్రతినిధివల్ల నే డిక్కడ తెలుస్తున్నది.

విపణివీధి

బులియన్ మార్కెట్

విజయవాడ, జూన్ 14—

వెండి 1 కిలోగ్రామ్	570-00
10 గ్రాములు	5-75

కొబ్బరి కాయలు (1000)

విజయవాడలో	440-00
పాలకొల్లులో	400-00
అమలాపురంలో (చిన్నవి)	460-00

(ధాన్యం కొత్తవి)

అక్కుపట్ల (కొత్తవి)	100 కి. గ్రా.	68-00
నెంబర్లు		—

బియ్యం

అక్కుపట్ల	100 కి. గ్రా.	100-00
నెంబర్లు		112-00

రేసుగుఱ్ఱంలాగ శరవేగంతో నడిచే కథ!
వాలీవుడ్ చిత్రాలతో సమితూగే సన్నివేశాలు! సంగీతం!!
100% వినోదభరిత చిత్రం!



రాజా వాసిరెడ్డి వెంకటాద్రినాయుడు కళాశాల
ధరణికోట, అమరావతి-హాస్టలు భవన నిర్మాణ సహాయనిధికొరకు
ప్రముఖ సినీనటులు
పద్మశ్రీ అక్కినేని నాగేశ్వరరావుగారి
అధ్యక్షతను
గుంటూరు మెడికల్ కాలేజి ఆవరణలో
20-6-71 తేదీ ఆదివారం రాత్రి గం. 7-30 లకు
కుమారి చంద్రకళ నృత్య ప్రదర్శనము
ప్రముఖ సినీనటులు శ్రీ గుమ్మడి, శ్రీ జగ్గయ్య శ్రీ పద్మనాభం, శ్రీ రాజబాబు, శ్రీమతి జమున, కుమారి వాణిశ్రీలు పాల్గొనెదరు.
టిక్కెట్లు,
రేట్లు రు 15, రు 10. కళాశాల కమిటీ.
16వ తేదీనుండి టిక్కెట్లు దొరకు చోటు:
శంకర విలాస్ — జిన్నా టవర్, నాజ్ థియేటర్.

చిన్న పొదుపు మొత్తాల మీద
ఎక్కువ వడ్డీ రేటు పొందండి
కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన పెంచిన వడ్డీ రేట్లు ఈ క్రింద కనుబఱచిన విధంగా ఇప్పుడు అమల్లో ఉన్నాయి.
ఇప్పుడు ఆదా చేయకుండ ఉండజాలరు!

	పాత రేటు	పెంచినరేటు
పోస్టాఫీసు సేవింగ్సు బ్యాంక్		
1) ఒక వ్యక్తి ఎకౌంటు, కొందరు కలసిన ఎకౌంటు ప్రావిడెంట్ ఫండు.	3½%	4%
(2) సంవత్సరం పొదుపున రూ. 100 కనీసం మొత్తము	4%	4½%
(3) రెండేండ్ల బ్లాక్‌డు డిపాజిట్లు	4¾%	4¾%
పోస్టాఫీసు టైమ్ డిపాజిట్లు	5½% నుంచి 6¾% వరకు	6% నుంచి 7¼% వరకు
పోస్టాఫీసు రికరింగ్ డిపాజిట్	5¼%	5¾%
(4 ఏండ్ల నేషనల్ సెవింగ్సు సర్టిఫికెట్లు (4 వ ఇష్యూ)	7¼%	7½%

ఇంకా వివరాలను మీకు దగ్గరతోని పోస్టాఫీసు నుంచి తెలుసు కోండి. లేదా, రాష్ట్రంలో నేషనల్ సేవింగ్స్ ప్రాంతీయ డైరెక్టరుకు వ్రాయండి.
జాతీయ పొదుపు మొత్తాల వ్యవస్థ
DIPR 70/644

అధికధనవ్యయంతో నిర్మించిన వర్ణచిత్రం!
అనసూయగా శ్రీమతి జమున అత్రిమహామునిగా కాంతారావు నటించిన మహాజ్వల పౌరాణిక చిత్రం!
సతీ అనసూయ
రాజశ్రీ ఫిల్మ్స్ MOULIS
కాస్ట్యూమ్స్ కలర్
మాటలు: బి.వి. సుబ్బారావు సంగీతం: పి. ఆదినారాయణరావు

నిరాలా
ఆదాయకరమైనది

ఎక్కువ బట్టలను ఉతుకకలదు.

రోజంతా బట్టలను ఉతకడానికి నిరాలా సబ్బులో ఒకే ఒక చిన్న ముక్క చాలు. బట్టలను పరిశుభ్రంచేసే శక్తిని అత్యధికంగా అది కలిగివుండడమే దీనికి కారణం. తెల్లబట్టలను దగధగ మెరిసేటట్టు, రంగుబట్టలను ప్రకాశవంతంగాను చేయగలదు. అతి సున్నితమైన పిల్లు. సింథెటిక్ వస్త్రాంతో సహా అన్ని రకాల బట్టలను దీనితో ఉతుక్కోండి.
తుంగభద్ర ఇండస్ట్రీస్ లిమిటెడ్, కర్నూలు
ASP-TIL-15-TEL

జీవితపర్యంతమూ ఆహ్లాదకరంగా వినేందుకు



REMCO
మోడల్ RV-5317
3 బాండ్, 5 వాల్వులు, మెయిన్స్ ఆపరేటెడ్, ఆల్‌వేవ్ సెట్. హార్డ్ ట్రాపికలైజ్డు, ఆకర్షణీయమైన వెనీర్ ఉడెన్ కాబినెట్, ఎల్లప్పుడూ మృదువైన శబ్దపు కంట్రోలు చేయుటకు ఏర్పాటు ఎక్స్‌టర్నల్ లౌడ్‌స్పీకర్ మరియు రికార్డుప్లేయర్ అటాచ్‌మెంట్‌తో ఎక్సైజు డ్యూటీతో సహా ధర రు. 300-00
(స్థానిక పన్నులు అదనం)



Toshiba REMCO
మోడల్ RT-828
డీలక్స్ 2 బాండ్స్ 8 ట్రాన్సిస్టర్లు 1 డయోడ్, SW సెంట్రనుకు ఆల్‌వేవ్ పోర్టబుల్ మైక్రో ట్యూనింగ్ డివైస్ సిద్ధమైన ధ్వనికి 9 సెం.మీ స్పీకరు లేటెస్ట్ స్టాండర్డ్ సర్క్యూట్. చక్కలు కలుగ సీయుండా చక్కని ఏర్పాటు
ఎక్సైజు డ్యూటీతో సహా ధర రు. 175-00 (స్థానిక పన్నులు అదనం)

creating new dimensions in sound
RADIO & ELECTRICALS MANUFACTURING CO. LTD. MYSORE ROAD BANGALORE

సోల్ సెల్లింగ్ ఏజంట్లు: మైసూరు సేల్స్ ఇంటర్నేషనల్ లిమిటెడ్,
'హరి నివాస్', 36, కన్నింగ్‌హాం రోడ్, బెంగుళూరు-1B ఫోన్: 28175, 28173
బ్రాంచి: 35-37, తంబుచెట్టి వీధి, మద్రాసు-1. టెలిఫోన్: 23692
చిత్తూరు నెల్లూరు జిల్లాలకు మెయిన్ డీలరు: పైలట్ రేడియో హౌస్, 239, నేతాజీరోడ్, తిరుపతి.

సబ్ డీలర్లు: తెనాలి - అప్పుల ఏజెన్సీస్, బోస్‌రోడ్ * రేపల్లె - అమరా సుబ్బారావు. * చీరాల - అమీన్ ట్రేడర్స్, స్టేషన్ రోడ్. * విజయవాడ - అశోకసిమెంట్ కమ్యునికేషన్ కార్పొరేషన్, గాంధీనగర్: జె. కె. ఎలక్ట్రానిక్స్, ప్రకాశం రోడ్, * ధర్మవరం - ఏషియాన్ ఎలక్ట్రానిక్స్, కోర్టురోడ్, అనంతపురం జిల్లా. * కర్నూలు - బాలాజీ ఏజెన్సీస్, 13, శ్రీ వెంకటాచలపతి చెట్టి బజార్. * భీమవరం - భార్గవీ ఎలక్ట్రికల్స్. * కడప - టి.కె.ఎలక్ట్రాన్స్. * దొనకొండ - గుప్తా రేడియోహౌస్. * ఆదోని - జనరల్ ఇంజనీరింగ్ కం., అలూరు రోడ్. * హైద్రాబాద్ - కృష్ణా ఎంటర్ ప్రైజెస్. ప్యాలెస్ హోటల్ బిల్డింగ్సు, 5-4-459 సెవన్ రోడ్. * కరీంనగర్ కె. కొండయ్య అండ్ కం., టవర్ రోడ్. * గుంటూరు - మోహన్ రేడియోసెంటర్, పద్మం బజారు. * కనిగిరి - మురళీ ఏజెన్సీస్. * విజయనగరం - నేషనల్ ఎలక్ట్రాన్స్, అమంచివారి స్ట్రీట్. * ఏలూరు - నేకొళ్ళ రావు. * తాడేపల్లి గూడెం - నవయుగ ట్రేడర్సు, విజయాటాకీస్ సెంటరు. * మచిలీపట్టణం - రత్నం ఎలక్ట్రికల్ అండ్ జనరల్ స్టోర్సు, పట్టాభి మార్కెట్. * రాజమండ్రి - రాదుకృష్ణ రేడియో అండ్ టెలివిజన్ కార్పొరేషన్, పోర్టుగేటు. * రాయదుర్గ - శ్రీనివాస రేడియో హౌస్, 8-102 మెయిన్ బజారు. * నంద్యాల - శ్రీ శ్రీనివాస రేడియో సేల్స్ అండ్ సర్వీసు నెం. 62/1, మెయిన్‌రోడ్ * మహబూబ్‌నగర్ - జుబేదా ఏజెన్సీస్ ఆంధ్రబ్యాంకు రోడ్ * తణుకు - వెంకటేశ్వర రేడియో హౌస్ * కాకినాడ - వెంకటేశ్వర రేడియో అండ్ ఎలక్ట్రికల్స్, స్టేషన్ రోడ్. * విశాఖపట్టణం - వైజాగ్ యూనివర్సల్ స్టోర్సు, మెయిన్ రోడ్. * మండపేట - సూర్య ఎలక్ట్రికల్స్, మెయిన్ రోడ్.



తెలుగువారి ఆదరాభిమానాల్ని అమితంగా చూరగొన్న ఆర్థిక సంస్థ 'మార్గదర్శి'
తన సభ్యులందరి ఇతోధిక ఆర్థిక సౌకర్యంకోసం
గుంటూరు శాఖని
ఇవాళే ప్రారంభిస్తోందని ప్రకటించడానికి సంతోషిస్తున్నాం!

పచ్చని పైరుల గుంటూరు పొలాలు బంగారం పండుతాయని ప్రసిద్ధి. ఉదయరాగ రంజితమైన అక్కడి పొగాకు తోటలు - బంగారానికి లభించిన పరిమళాలు! అలాంటి పసిడితోటల గుంటూరులో అనుకొన్నదానికంటే ముందుగానే మా శాఖాకార్యాలయాన్ని తెరుస్తున్నామని తెలుసుకొన్న ప్రతివారినోట ఒకే పాటా పల్లవీ,
లక్ష్మీ రావమ్మా! మా గుంటూరు!

డబ్బుకోసమేనా మీ చింత?
మార్గదర్శి ఉన్నది మీ చెంత!

మార్గదర్శి డబ్బుతో మీ కర్తవ్యనిర్వహణకి అనేక విధాలుగా దోహదపడుతుంది! మీ మీ ఆర్థికోన్నతికి మేలైన మార్గదర్శి అవుతుంది. ఆంధ్రప్రదేశ్‌లో మార్గదర్శిని గురించి ఎవరినడిగినా మీకు చెప్పే జవాబు ఒకటే! "మార్గదర్శి మా ఇంటి లక్ష్మి" అని.

మార్గదర్శి చిట్‌ఫండ్ ప్రైవేట్ లిమిటెడ్
హైదరాబాదు * సికింద్రాబాదు * విజయవాడ * విశాఖపట్నం * గుంటూరు
Kiron

Printed and Published by K. L. N. Prasad at Andhra Printers Ltd., Vijayawada-2, Editor: Narla Venkateswara Rao.